హార్టికల్చర్ నిధులపై ఆదివాసీ రైతులకు అవగాహన కల్పించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు

శాలాంధ్ర-సీతంపేట : మండలం ఐటిడిఏకు అనుబంధంగా ఉన్నటువంటి హార్టికల్చర్ ఉద్యానవన శాఖ (ఎం ఐ డి హెచ్) 2019-20 ఏడాదులకు సంబంధించి రూ 34 లక్షలు నిధులు 50% రాయితీతో ఆదివాసి రైతులకు సబ్సిడీ ద్వారా ఇస్తున్నటువంటి యంత్రాలపై ఆదివాసీ రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని, అదేవిధంగా ఆర్టికల్ 275 ఏ పదకము ద్వారా హార్టికల్చర్ కు రూ 95 లక్షలు ప్రభుత్వము ద్వారా మంజూరై ఉన్నదని ఆదివాసీ రైతులకు 90 శాతం సబ్సిడీతో హర్టికల్చర్ యంత్రాలను పొందుటకు ఆదివాసి రైతులు దరఖాస్తులు చేసుకుని లబ్ధి పొందే విధంగా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, శుక్రవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ లో ఐటీడీఏ పీవో పవర్ స్వప్నల్ జగన్నాద్ కు వినతి ఇవ్వటం జరిగిందని పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి కూ రంగి మన్మధరావు తెలిపారు.

బాలలకు న్యాయపరమైన హక్కులపై అవగాహన అవసరం

రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: బాలలకు న్యాయ పరమైన హక్కులపై సంపూర్ణ అవగాహన ఉండాలని రెండవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల సేవా కమిటీ అధ్యక్షులు ఎస్. దామోదరరావు అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలం లోని నర్సిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయమూర్తి హాజరై , పిల్లల భద్రత, హక్కుల పరిరక్షణ ప్రతి కుటుంబ బాధ్యతని తెలిపారు. బాలలు విద్య, ఆరోగ్యం, భద్రత, రక్షణ, భావ వ్యక్తీకరణ వంటి అనేక న్యాయపరమైన హక్కులున్నాయని, హక్కులను రక్షించడానికి ప్రభుత్వం పోక్సో చట్టం, జెజె యాక్ట్, చైల్డ్ లేబర్ నిషేధ చట్టం వంటి పలు చట్టాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. సమాజంలో బాలలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజలు కలిసి పనిచేయాలని సూచించారు. సంఘటన జరిగిన వెంటనే చట్టపరంగా నమోదు చేసి న్యాయ సహాయం అందించడంలో ఎవ్వరూ నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. జిల్లాలోని పాఠశాలలు, అంగన్‌వాడీలు, చైల్డ్ హెల్ప్‌లైన్ ద్వారా బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సత్యనారాయణ,లోక్ అదాలత్ సభ్యుడు టి.జోగారావు, ఏఎస్ఐ జి. రామకృష్ణ, అధికారులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మిపురం : నేటి బాలలే రేపటి పౌరులు అని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జరుపుకొనే జాతీయ బాలల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ & కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేశారు. నెహ్రూ గారి జయంతి సందర్భంగా విద్యార్థినిలు సమక్షంలో కేక్ కట్ చేసి విద్యార్థినిలకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని మీరు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, పాఠశాలకి, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పదో తరగతి విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ కద్రక కళావతి, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర రావు, నాయకులు నీలకంఠం, సుబ్బలక్ష్మి, శంకర్, ఆనంద్, రామారావు, మనోహర్, లోవరాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు : ఎంపీపీ బి.ప్రమీల

విశాలాంధ్ర-పాచిపెంట : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని మండల ఎంపీపీ బి. ప్రమీల అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. గ్రంథాలయాల ద్వారా ఎంతోమంది విద్యార్థులు పుస్తకాలు చదివి ఉన్నత శిఖరాలలో స్థిర పడ్డారన్నారు. విద్యార్థులు ఖాళీ సమయాన్ని వృధా చేయకుండా గ్రంథాలయాలకు వచ్చి తమకు కావలసిన పుస్తకాలను చదువుకోవడం ద్వారా మేధాశక్తిని పెంపొందించుకోవచ్చునని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలు చదువుల తల్లిగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సతీష్ సరస్వతి శిశు మందిర ఉపాధ్యాయులు, విశ్రాంతి ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు . బాలల దినోత్సవ ప్రాముఖ్యతను గూర్చి బాలబాలికలకు వివరించారు.

ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుల్లో నాటుసారా స్థావరాలపై సంయుక్త దాడులు

7వేల లీటర్ల బెల్లం ఊటలు, 470లీటర్ల నాటుసారా ధ్వంసం

విశాలాంధ్ర-కురుపాం : ఆంధ్రా -ఒడిస్సా సరిహద్దులో గల నాటు సారా తయారీ స్థావరాలు కలిగిన కేరడ, అనిజ మరియు బోర్ వలువ గ్రామాలలో ఒడిస్సా ఎక్సైజ్ శాఖ తో కలిసి సంయుక్త దాడులు నిర్వహించీ నాటు సారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన 7000 లీటర్ల పులిసిన బెల్లపు ఊట, రవాణాకు సిద్ధంగా ఉంచిన 470 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని సిఐ పి.శ్రీనివాస్ తెలిపారు. ఒడిస్సా సరిహద్దు నుండి నాటుసారా రవాణా చేస్తున్న వారి పేర్లు, పూర్తి సమాచారం తమ వద్ద ఉందని తదుపరి దర్యాప్తు నిర్వహించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటు సారాపై సరిహద్దులో నిరంతర నిఘా పెడుతున్నామని, ఈ క్రమంలో ప్రజలు నాటు సారాయి తయారీ - రవాణా - అమ్మకాలు చేసే వారిపై ఫిర్యాదులు 6302936599 ఫోన్ నెంబర్‌కు తెలియజేయాలని కోరారు.

ఈనెల 20న భవన నిర్మాణ కార్మికులు చలో కలెక్టరేట్

విశాలాంధ్ర-సీతానగరం : బిల్డింగ్ వర్కర్లకు సంక్షేమ పథకాలు సాధనకై ఈనెల 20న కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాని జయప్రదం చేయాలని కోరుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై కరపత్రాన్ని భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి రాయపల్లి రాము,మండల కార్యదర్శి తోలాపు రమేష్, అధ్యక్షులు సనపతి కృష్ణలు ఆద్వర్యంలో విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలుచేయకుండా కాలయాపన చేసిందని, వెల్ఫేర్ బోర్డులో డబ్బులు ఉన్నప్పటికి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు పథకాలు ప్రారంభించడం లేదన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను ప్రారంభించాలని, వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నవంబర్ 20న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాల్లో అత్యధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు భాగస్వామ్యం కావాలని మండల నాయకులు కోరారు. ఈకార్యక్రమంలో ఆర్, శంకర్రావు, బెవర శీను, కె,ఈశ్వరరావు, ఆర్.సోమయ్య, ఎస్.అప్పారావు, కె.విశ్వనాదాచారి తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని గ్రామపంచాయతీలలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించామని ఎంపీడీవో వెంకట్రావు , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి ఉషారాణిలు తెలిపారు. పంచాయతీల కార్యదర్శిలు, వైద్య సిబ్బంది దగ్గరుండి కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. ఇదిలా ఉండగా మండలంలోఫ్రైడే డ్రైడేలో భాగంగా పనుకుపేట గ్రామపంచాయతీలో ఇంటింటికి వెళ్లి మురుగనీరు మరియు నీటి నిల్వల వచ్చే వ్యాధులు అవగాహన కల్పించడం జరిగిందని, అలాగే స్వచ్ఛతపై కూడా అవగాహన కల్పించడం జరిగిందని పంచాయతీ స్పెషలాఫీసర్ ఏపిఓ బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ సెక్రెటరీ, సచివాలయ సిబ్బంది హాజరయ్యారన్నారు.

సిఐఐ సమ్మిట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం : ఉత్తరాంధ్రను అభివృద్ధి, పెట్టుబడులకు ఐకాన్ గా తీర్చిదిద్దుతున్న రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు , యువ నాయకులు, ఐటీ శాఖామంత్రి లోకేష్ నాయకత్వంలో పనిచేయడం ఎంతో గర్వంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే బోనెలవిజయ్ చంద్ర అన్నారు. రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా విశాఖపట్నం వేదికగా ఈరోజు ప్రారంభమైన సీఐఐ భాగస్వామ్య సదస్సు - 2025లో సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే విజయ్ చంద్ర పాల్గొన్నారు. వివిధ దేశాలు, పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు తమ ఉత్పత్తులు, పెట్టుబడులకు సంబంధించిన స్టాల్‌లను పరిశీలించాను. అత్యధిక పెట్టుబడులతో ఈ సదస్సు రాష్ట్ర చరిత్రలో నిలిచి పోతుందన్నారు. సీఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేశ్ సారధ్యంలో ఏపీకి పెట్టుబడుల వరద పారుతోందని, వచ్చే నాలుగేళ్లలో రాష్ట్ర స్వరూపం పూర్తిగా మారిపోతుందని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు యువతకు భారీగా ఉద్యోగులు రానున్నాయని తెలిపారు.

అన్న క్యాంటీన్‌ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-బెలగాం : జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర్ రెడ్డి బెలగాం కలెక్టరేట్ దగ్గరలో ఉన్న అన్న క్యాంటిన్ ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. అక్కడ భోజనం చేస్తున్న వారితో మాట్లాడి భోజనం ఎలా ఉంది, కూరలు బాగున్నాయా లేవా అన్నం సరిపోతుందా లేదాని అడిగి తెలుసుకున్నారు. చాలా దూరం నుండి పనుల నిమిత్తం వచ్చామని బైట హెూటల్లో భోజనం చేస్తే రూ.80 తీసుకుంటున్నా రని, ఇక్కడ అన్న క్యాంటీన్ లో రూ. 5కే భోజనం లభిస్తోందని లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేసారు. క్యాంటీన్ నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడుతూ రోజుకు ఎంతమంది వస్తారో ఆరా తీశారు. ప్రతీ ఒక్కరికీ నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. నాణ్యం విషయంలో రాజీ పడొద్దని అన్నారు. క్యాంటిన్ సిబ్బందికి పలు సూచనలు చేసారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

సీఎం సహాయానిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేత

విశాలాంధ్ర-సీతానగరం:ముఖ్యమంత్రి సహాయ నిధిద్వారా నియోజకవర్గంలోని లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను టిడిపి పార్టీ కార్యాలయంలో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అందజేసి వారికి భరోసా కల్పిస్తున్నారు. మండలంలోని అంటిపేట గ్రామానికి చెందిన శనపతి అప్పలస్వామి కుటుంబ సభ్యులకు రూ.62,038 చెక్కును లచ్చయ్యపేట గ్రామానికి చెందిన వంజరాపు కళావతి కుటుంబ సభ్యులకు 1,07,700రూపాయల చెక్కును, బలిజిపేట మండలం పలగర గ్రామానికి చెందిన పట్నాన సంగీతరాణికు 23,400 రూపాయల చెక్కులనుఎమ్మెల్యే విజయచంద్ర అందజేశారు. చెక్కులను తీసుకున్న లబ్ధిదారులు, ఆయా గ్రామాల నాయకులు సీఎంను, ఎమ్మెల్యే విజయ్ చంద్రకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులంతా పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : రాష్ట్ర విప్ తోయక జగధీశ్వరి

విశాలాంధ్ర-కురుపాం : కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర విప్ తోయక జగధీశ్వరి సూచించారు. శుక్రవారం కురుపాం రైతు భరోసా కేంద్రం లో పిఎసిఎస్ కు మంజూరైన ధాన్యం కొనుగోలు కేంద్రం సబ్ కలెక్టర్ స్వప్నిల్ జగన్నాథ్ ,ఎఎంసి చైర్మన్ కళావతి తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమకు నచ్చిన రైస్ మిల్లు ఎంపిక చేసుకుని ధాన్యం పంపించే అవకాశం ఈఏడాది కల్పించటం జరిగిందన్నారు. ధాన్యం పంపిన 24గంటల్లో రైతు ఖాతా లోకి డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతులు హాజరు తక్కువగా ఉండటం పై ఆగ్రహం వ్యక్తంచేశారు. ధాన్యం కొనుగోలు నిబంధనలు పై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే కొనుగోలు సమయంలో తేమశాతం సరిచూడాలని అన్నారు. గత ఏడాది ధాన్యం కొనుగోలు కేంద్రం లో పని చేసిన సిబ్బంది కి గౌరవ వేతనం ఇప్పటి వరకు విడుదల చేయలేదని ,రైతులకు టార్పాలిన్ మంజూరు చేయాలని సబ్ కలెక్టర్ స్వప్నిల్ జగన్నాథ్ ను మాజీ ఎఎంసి చైర్మన్ డొంకాడ రామకృష్ణ కోరారు.ఈకార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు డొల్లు కిషోర్ ,అరకు పార్లమెంట్ రైతు కార్యదర్శి దేవకోటి వెంకటనాయుడు ,నియోజకవర్గ రైతు అధ్యక్షుడు గురాన శ్రీ రామమూర్తి ,మండల కన్వీనర్ లు కెవికోండయ్య ,మరడాన నారాయణ స్వామి నాయుడు ,ఎఓ నాగేశ్వరరావు ,రైతు భరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు

విశాలాంధ్ర-కొయ్యూరు : మండలంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఇన్చార్జి హెచ్ఎం జెవి గిరిబాబు ,పి మాకవరంలో ఎస్ సంధ్య, కొమ్మికలో దర్శి సత్యనారాయణ, శరభన్నపాలెం లో అప్పలనాయుడు, వై ఎస్ పాకల లో గీతాంజలి, రామణాపల్లి, మృదుభాషిని, కొయ్యూరు పాఠశాలలో దట్టం మురళి, నడింపాలెం బాలన్న,అలాగే వివిధ పాఠశాలల్లో భారతదేశ మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి , జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బాలల దినోత్సవ విశిష్టతను గురించి నెహ్రూ జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థి విద్యార్థినులు ఇలాంటి దేశ నాయకులు ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను పరామర్శించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎం.వి. ప్రసాద్

విశాలాంధ్ర-జికే వీధి : గూడెం కొత్త వీధి మండలం జర్రెల ఆశ్రమ పాఠశాలలో సందర్శించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎం వి ప్రసాద్ ఆహారంలో కల్తీ జరిగిందని తెలుసుకొని ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యంతో ప్రాథమిక ఆసుపత్రిలో విద్యార్థులు కోలుకుంటున్నారని విద్యార్థుల యొక్క ఆరోగ్యం ఎలా ఉందని డాక్టర్ని అడిగి తెలుసుకున్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థులను ఆయన పరామర్శించారు. ఇప్పటికైనా వసతి గృహాల్లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అందించాలని, ఇందులో అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ జయలక్ష్మి ప్రతి వసతి గృహాల్లో సందర్శించాలని, ఇకపై గిరిజన ప్రాంతాల్లో హాస్టల్ ప్రధానోపాధ్యాయులు హౌస్ అధికారులు, వార్డెన్లు మెనూ ప్రకారం పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించేటట్లు ఏటిడబ్ల్యూ పర్యవేక్షణ చేస్తూ చొరవ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు టిడిపి మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు, వంచుల పంచాయితీ అధ్యక్షులు అరుడ గాబ్రియేల్. సాగిన అనిల్, మొండిగడ్డ పంచాయతీ అధ్యక్షులు మాతే కామరాజు, యూనిట్ ఇన్చార్జి మచ్చల లింగమూర్తి, కె గోవింద, ఎల్ మత్యరాజు, వి రాజు, పి బాబురావు, ఎస్ కొండబాబు, ఎస్ మురళి, ఏ సత్తిబాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగవాన్ భీర్షాముండా 150వ జయంతి

విశాలాంధ్ర-హుకుంపేట : మండలంలో గల మజ్జివలస గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో భగవాన్ భీర్షాముండా 150వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వ హించడం జరిగిందని గిరిజన సంఘం మండల కార్యదర్శి టి క్రిష్ణరావు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీర్షా ముండా 150వ జయంతి సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ పిలుపు మేరకు ఈనెల 11వ తేదీ నుండి భీర్షముండా జయంతి వారోత్సవాలు నిర్వ హిస్తున్నట్టు ఆయన అన్నారు. ఆదివాసిల పోరాట వీరుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోదుడు,జల్, జంగిల్, జమీన్ ఆదివాసులదేనానీ నినదించిన విప్లవకారుడు బిర్షముండా అన్నారు.అడవి,భూమి,నీరు కాపాడు కోవడమే ఆయన ఆసయ సాధన అని అన్నారు. బిర్షముండా ఆశయానికి విరుద్ధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల భూమి, అడవి, నీరు బడా కార్పొరేట్ సంస్థలకు అమ్మేస్తున్నారనీ అన్నారు. అందులో భాగంగానే పంపుడు హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందన్నారు. భీర్ష ముండా స్ఫూర్తితో అన్నిపరి రక్షించుకోవడానికి యావత్ ఆదివాసీ సమాజం కలసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ మజ్జి సురేష్, లక్ష్మణ్ రావు గ్రామస్తులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదిత రులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని దొన్నుదొర పరామర్శ

విశాలాంధ్ర - అరకులోయ : మండలంలోని చినలబుడు పంచాయతీ హట్టగూడ గ్రామంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన అద్ర గాసిరాం (47) కుటుంబాన్ని అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జి, విజయనగరం రీజనల్ చైర్మన్ సియారి దొన్నుదొర శుక్రవారం పరామర్శించారు.అద్ర గాసిరాం మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఆయన శుక్రవారం హట్టగూడ గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి ఓదార్చారు. అద్రగాసిరం అనారోగ్య కారణాలతో మృత్యువాత పడడం బాధాకరమని ఆయన మరణం కుటుంబాన్ని తీవ్ర దుఃఖ సాగరంలో ముంచిందని ఆయన విచారం వ్యక్తం చేశారు.అద్ర గాసిరం కుటుంబానికి అండగా ఉంటానని ఏ కష్టం వచ్చినా,సమస్య ఏర్పడిన తనను సంప్రదించవచ్చని ఆయన స్పష్టం చేశారు.అద్ర గాసిరం కుటుంబం ధైర్యంగా ఉంటూ బాధను దిగమింగుకొని ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కిల్లో శ్యామ్,గ్రామ కమిటీ అధ్యక్షులు భగత్ రామ్, రాజు, అద్ర భగత్, గ్రామస్తులు బురిడీ ప్రబంధం,కిల్లో గోపి, మజ్జి రామ్మూర్తి, తదితరు పాల్గొని నివాళులర్పించారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

- రహదారికు ఆక్రమించి నిర్మించిన ప్రహరి గోడ కూల్చివేయాలి

- మహిళలు డిమాండ్

విశాలాంధ్ర-అరకులోయ : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండల కేంద్రంలో గల సీకాలని ప్రధాన రహదారిలో రహదారి, డ్రైనేజ్‌కు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన ప్రహర గోడ తక్షణమే కూల్చివేయాలని అరకులోయ నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు లబుడుభారీకి కళావతి, పెదలబుడు పంచాయతీ మహిళ అధ్యక్షురాలు టి.గౌరీ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో సి.కాలని ప్రధాన రహదారిలో సబ్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదురుగా పోలీస్ పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి రోడ్డును ఆక్రమణ చేసి ప్రహరీ నిర్మించుకున్న ఇప్పటివరకు పంచాయతీ,రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని వారు మండిపడ్డారు.సబ్ మెజిస్ట్రేట్ కోర్టుకు అతి సమీపంలో అక్రమ నిర్మాణం చేపట్టడం వల్ల నిత్యం వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రయాణికులు, కోర్టు పని నిమిత్తం వచ్చే వివిధ గ్రామానికి చెందిన గిరిజలు ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందని వారు వాపోయారు.డ్రైనేజ్ మూసి ప్రహరీ నిర్మాణం చేపట్టడం వలన వర్షపు నీరు కింది వీధి ఇళ్లల్లోకి ప్రవాహిస్తుందని దీనిని వలన దోమలు బెడద ఎక్కువ అవ్వడమే కాకుండా దుర్వాసన వెదజల్లుతుందని వారు మండిపడ్డారు. అంతేకాకుండా మలేరియా టైఫాయిడ్,డెంగ్యూ వంటి అనేక రకాల వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలల క్రితం పాడేరు జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేయగా అల్లూరి జిల్లా కలెక్టర్ స్పందించి సమస్యను పరిష్కరించాలని పెదలబుడు పంచాయతీ కార్యదర్శి కు ఆదేశాలు జారీ ఉన్నప్పటికీ నేటికీ రెండు నెలలు గడుస్తున్న పంచాయతీ రెవెన్యూ అధికారులు పట్టించుకోవటం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో సి కోలనీ వీధిలో ప్రజలు అనేక సమస్యలు ఉత్పన్నమవుతుందని వారు వాపోతున్నారు.తక్షణమే జిల్లా యంత్రాంగం స్పందించి అరకులోయ మండల కేంద్రంలో గల సి.కాలని ప్రధాన రహదారిలో ఆక్రమించి నిర్మాణం చేపడుతున్న ప్రహరి గోడ నిర్మాణాన్ని నిలుపుదల చేసి సహకరిస్తున్న పంచాయితీ, రెవిన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

తక్షణమే మంచినీటి సమస్య పరిష్కారం చేయాలి

విశాలాంధ్ర-ముంచింగిపుట్టు : ముంచంగిపుట్టు మండల కేంద్రము పరిధిలోగల ఉన్న జిసిసి గోదాం పరిధిలోగల 13 కుటుంబాలకు తక్షణమే మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని జిసిసి గోడౌన్ ప్రాంతంలో ఉన్న గిరిజన మహిళలు నిరసన తెలుపుతూ కించైపుట్టు పంచాయితీ సచివాలయం కార్యదర్శి సింహాచలంకు వినతిపత్రం అందజేశారు వివరాలు లోకి వెళ్తే జిసిసి ఎదురుగా శ్రీనివాస ఏజెన్సీస్ సిమెంట్ దుకాణం ప్రభుత్వ పంచాయతీరాజ్ శాఖ బోర్వెల్ ఉంటుండగా అక్కడ సిమెంట్ షాప్ ఉండడంవల్ల ఆ సిమెంట్ షాప్ లో ఉన్న సిమెంట్ దస్ట్ దూళి మంచినిటి బోరు లోకి వెళ్లడం వల్ల కలుషితమైన బురద నీరు తాగుతున్నామని దీని కారణంగా బోరుబావి మరమ్మత్తులు గురైందని మహిళలు ఆవేదన చెందుతూ నిరసన తెలిపారు ఇవిషయమై పంచాయతీ కార్యదర్శి సింహాచలం వెంటనే స్పందిస్తూ అటాహుటిన బోరును మరమ్మతులు గురైన ప్రదేశానికి వెళ్లి పరిశీలించి తాత్కాలికంగా బోరును మరమతులు చేసి నీరు ఉపయోగించుకునే విధంగా చర్యలు చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం. ఎం.శ్రీను ముంచంగిపుట్టు క్లస్టర్ పీసా ఉపాధ్యక్షుడు పూజారి సుబ్బారావు. కించాయిపుట్ పిసా క్లస్టర్ ఉపాధ్యక్షుడు పద్మనాభం స్పందిస్తూ ఘటన స్థలానికి వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకొని పంచాయతీ కార్యదర్శికి మరియు ఎంపీడీవో గారికి తక్షణమే ముంచంగిపుట్టు కేంద్రములో గల అన్ని పుర వీధిలకు మంచినీరు సౌకర్యం కల్పించాలని నూతన బోర్స్ తవ్వించి మంచి నీటి కొరత లేకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టొంగి కిరణ్ వంతల రుక్మిణి. రాధా షణ్ముఖ. సుబ్బారావు నల్లమరి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

విశాలాంధ్ర-అనంతగిరి : జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ రాష్ట్రంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కోసం ప్రభుత్వ కృషికి ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మండలంలో ఎగువ శోభ మరియు అనంతగిరి పంచాయతీలలో పర్యటించి పారిశుద్ధ్య పనులపై ప్రభుత్వం నిర్వహించే ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా సర్పంచులు, వార్డు సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం పై దృష్టి సారించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత మరియు సామాజిక పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా మార్పు చెందుటకు ప్రజలు అందరూ సహకారం అందించాలని సూచించారు. ప్రజలు భాగస్వామ్యం లేకుండా ఏ కార్యక్రమం విజయవంతం కాదని ప్రతి ఒక్కరూ పచ్చదనం పరిశుభ్రత పరిరక్షణ వంటి వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు విధులపట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు అవగాహన కల్పించడంపై సచివాలయ సిబ్బంది పై పూర్తి బాధ్యత ఉందని గుర్తు చేశారు. అలాగే 25- 26 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్ను వసూలు చేసి జిల్లాలో 100% పన్ను వసూలు చేసే పంచాయతీగా నిలపాలని కార్యదర్శులను తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ క్రమం తప్పకుండా జరగాలని సూచించారు. అనంతరం కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్, అనంతగిరి మండల డిప్యూటీ ఎంపీడీవో పాల్గొన్నారు.

సజావుగా మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-జి.మాడుగుల : స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం సజావుగా సాగింది. ఎంపీపీ లొంబోరి అప్పలరాజు అధ్యక్షతనలో జరిగిన సమావేశంలో ప్రజా సమస్యలపై సభ్యులు లేవనెత్తారు. క్షేత్రస్థాయిలు ప్రజా సమస్యల పరిష్కారించాడానిక అధికారులు కృషి చేయాలని ఎంపీపీ అధికారులకు ఆదేశించారు. ట్రైబల్ వెల్బర్ ఇంజినీర్ శాఖ ద్వారా వివిధ పనులపై అయాన అభ్యంతరం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు పద్దతి మార్చుకోవాలని హెచ్చరించారు. మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని ఎంపీపీ అధికారులను సూచనలు చేశారు. ఈసమావేశంలో తహసీల్దార్ జి.రాజ్‌కుమార్, ఎంపీడీవో ఎస్.డేవిడ్‌రాజు, వైస్ ఎంపీపీలు సత్యనారాయణ, కళ్యాణీ అధికారులు పీఆర్ ఇంజినీర్ అధికారులు మాణిక్యం సమిరెడ్డి , విజయ్‌కుమార్, స్వాతి, రమణ, సంతోశ్‌తో పాటు అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఏబులం కోడిసింగిలో కూటమి నాయకుల సమావేశం

విశాలాంధ్ర జీకే వీధి : వంచుల పంచాయితీ ఏబులం కోడిసింగి గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలు మరల రెండవసారి ఇండ్లు నిర్మాణం సర్వే చేయించుకునేలా గ్రామాల్లోకి వెళ్లి కూటమి నాయకులు చెప్పాలని ఈ సమావేశంలో తెలియజేయడం జరిగిందని మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు అన్నారు. ఈనెల 30తో ఇల్లు నిర్మాణం సర్వే ముగుస్తుండడంతో గ్రామంలో ఉండే ప్రజలకు తెలియజేసేలా విస్తృత ప్రసారం చేయాలని కూటమి నాయకులకు ఆయన సూచన చేశారు. ఈ కార్యక్రమంలో వంచుల టిడిపి పంచాయతీ అధ్యక్షులు అరడ గాబ్రియేల్, వాడేలా పాండురాజు, జి సత్యనారాయణ, ఎం సూర్యనారాయణ, కూటమి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మండల అధ్యక్షుడుకి మసీదు నందు మైనారిటీలు సత్కారం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం. : మండల కేంద్రం విఆర్ పురం గ్రామంలోని మసీదు నందు మైనారిటీలు కలసి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుబొర్రా నరేష్ కుమార్ ప్రమాణస్వీకారం చేసిన శుభ సందర్భంగా సాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మసీదు గురువు, సయ్యద్ సరఫరాజ్ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రహీం, ఎండి షరీఫ్, జావీద్, మజీద్, అనీఫ్, ముస్తఫా సయ్యద్ షరీఫ్, ఆరిఫ్, జాహిద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు పులి సాహెబ్, లాల్ ఖాన్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ, గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా సూరిబాబు, అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిని డిసిహెచ్ నాగభూషణరావు సందర్శన

విశాలాంధ్ర-సీతంపేట : స్థానిక ఏరియా ఆసుపత్రిలో చిన్నపిల్లల వైద్యాధికారులు, కంటి వైద్యులు, చర్మవ్యాధికి సంబంధించిన వైద్యులు కొరతతో మన్యంలో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపధ్యంలో పార్వతిపురం మన్యం జిల్లా డిసీహెచ్ డాక్టర్ జి.నాగభూషనరావు వైద్య శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం సందర్శించారు. సీతంపేట ఏరియా ఆసుపత్రిలో చిన్న పిల్లల వైద్యుడు రాజాం నుండి ఎం,కోటేశ్వరరావు సిఏఎస్ మరియు డాక్టర్ వెంకటరావు సిఎస్ఎస్ జాయిన్ అవ్వడం జరిగిందని తెలిపారు. మిగతా వైద్యాధికారులు కూడా త్వరలో సీతంపేట ఏరియా ఆసుపత్రిలో సేవలు అందించుటకు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని డిసిహెచ్ అన్నారు. అందులో భాగంగా వైద్య అధికారులతో ఆసుపత్రిలో అందిస్తున్న సేవలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరెంటెంట్ బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని ఏపీ జెన్కో డైరెక్టర్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-సీలేరు : ఏపీ జెన్కో డైరెక్టర్ సుజయ్ కుమార్ సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా సీలేరు జల విద్యుత్ కేంద్రం జలాశయం, రెగ్యులేటర్ డ్యాం నూతనంగా నిర్మించే పంపుడు స్టోరేజ్ ప్రాజెక్టు ప్రదేశాన్ని పరిశీలించారు. రెగ్యులేటర్ డాం మెయిన్ డాం గేట్ల నిర్వహణపై ఆరా తీశారు గేట్ల నిర్వాణ విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు గేట్లను పరిశీలించాలని లీకేజీ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు అలాగే జల విద్యుత్ కేంద్రంలోని యూనిట్ల పనితీరుపై స్థానిక ఇంజనీర్లను ఆరా తీశారు. అనంతరం 1350 మెగా ఓట్ల సామర్థ్యంతో సీలేరులో నిర్మించే పంపుడు స్టోరేజీ ప్రదేశాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంపుడు స్టోరేజీ కి సంబంధించిన స్టేజ్ 1 అనుమతులు వచ్చాయని స్టేజ్ టు అనుమతులు రావాల్సి ఉందని మరో 15 రోజుల్లో స్టేజ్ 2 అనుమతులు రావచ్చునని మరో రెండు నెలల్లో పూర్తిస్థాయిలో ప్రాజెక్టు నిర్మాణం పనులు ప్రారంభం కానున్నాయని ఏపీ జెన్కో హైడల్ డైరెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు తెలిపారు.

జిటిడబ్ల్యూ హెచ్ పాఠశాలను అసిస్టెంట్ కమిషనర్ శశికుమార్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో గల జి టి డబ్ల్యూ హెచ్ బాలిక ఉన్నత పాఠశాల, మరియు కస్తూరిబా గాంధీ పాఠశాలలను అసిస్టెంట్ కమిషనర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ ఆర్ శశి కుమార్ పరిశీలించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి, అలాగే పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జి టి డబ్ల్యూ హెచ్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పల్లవి ఉపాధ్యాయులు ముక్కలి గణేశ్వరరావు,ముక్కలి కామేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోటదుర్గా ఆలయంలో ఘనంగా దీపోత్సవం

విశాలాంధ్ర-కురుపాం : స్థానిక కోటదుర్గా ఆలయంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. కురుపాం తోపాటు పరిశర గ్రామాల్లో మహిళలు పాల్గొని దీపాలు వెలిగించి కోట దుర్గమ్మ ను ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం : మండల ప్రత్యేక అధికారిని: సుధారాణి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ప్రతి వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలంటే పరిశుభ్రమైన వాతావరణం లోనే ఉండాలని, కాలుష్యము, ఆపరిశుభ్రత మూలంగా రోగాలు ప్రజలే అవకాశం ఉందని మండల ప్రత్యేక అధికారిని ఎం సుధారాణి అన్నారు. మండలంలో ని చిన్న బండపల్లి గ్రామంలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల ప్రత్యేక అధికారిని గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు ప్రతి ఒక్కరూ పారిశుధ్యం పై అవగాహన పెంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ పర్యటనలో భాగంగా గ్రామంలో గల రక్షిత మంచినీటి పథకాలను పరిశీలించి క్లోరినేషన్ వంటివి ఎప్పటికప్పుడు చేయాలని అలాగే కాలువల్లో పూడికలు తొలగించే ప్రక్రియ నిరంతరం జరగాలని ఆదేశించారు. ఈ డ్రై డే ఫ్రైడే లో వెలుగు ఏపీఎం సన్నీ బాబుతో పాటు గ్రామ సర్పంచ్ శంకర్రావు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసి హక్కుల రక్షణకై పిఓకు వినతి

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వారికి శుక్రవారం ఆదివాసి జేఏసీ అధ్యక్షులు మరియు గిరిజన ఐక్యవేదిక సభ్యులు,ఆదివాసి సేన సభ్యులు కలిసి ఆదివాసి చట్టాలు, హక్కుల రక్షణకై పిఓ దృష్టికి వినతి ద్వారా తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఏజెన్సీలో పేసా చట్టము పటిష్టంగా అమలు చేయాలి,ఆదివాసీల రక్షణ కొరకు ఏర్పడిన 5వ షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసీలకు సర్వహక్కులు కల్పించాలి,సీతంపేటలో గిరిజన భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి.తురాయపువలస గ్రామం, సీతంపేట పంచాయతీలో హై స్కూల్ కి అనుకుని ఉన్న నిర్మాణాలు ఆపాలి.మల్లి గురుకులం పాఠశాలలో సరైన భోజనాలు పెట్టలేదని ఆధారాలతో నిరూపించిన వార్డెన్ పై చర్యలు తీసుకోలేదు కాబట్టి విచారణ చేసి చర్యలు తీసుకోవాలి తీసుకోవాలి అని, ఆశ్రమ స్కూల్స్ ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్న సిఆర్టి లను డి గ్రేడ్ చేయకూడదు. యధావిదంగా ఉన్న ఉద్యోగాన్ని కొనసాగించాలి. ఏజెన్సీలో నాన్ ట్రైబల్‌కు జీసీసీ ల్యాండ్ షాప్‌లు లీజ్‌కు ఇవ్వరాదు, నిర్మాణాలు ఆపాలి అని పిఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ అధ్యక్షులు బిడ్డిక శ్రీనివాసరావు, బిడ్డిక తేజేశ్వరరావు బిడ్డిక ఉమామహేశ్వరరావు, బిడ్డిక రామ్మోహన్, సర్పంచ్‌లు ఆదిలక్ష్మి, వెంకునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగస్తులు సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక ఆర్టీసీ డిపో దగ్గర స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఎస్డబ్ల్యుఎఫ్, జిల్లా కార్యదర్శి ఏ, ఎస్, టి, బాబు ఆధ్వర్యంలో ధర్నా జరిగిందిలి ధర్నా ని ఉద్దేశించి రాష్ట్ర నాయకులు వి రాములు మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం రియంబర్స్మెంట్ 400 కోట్లు ప్రభుత్వం చెల్లించడాన్నకి జీవో ఇవ్వటాన్ని దస్డబ్ల్యుఎఫ్ హర్షిస్తుంది ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతుంది అన్నారు. అలాగే కి స్త్రీ శక్తి పథకం విజయవంతం కావడానికి కృషి చేస్తున్న కండక్టర్లు డ్రైవర్లు మెకానిక్ సమస్యలు పరిష్కారం చేయాలని వస్తున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. మహిళా ప్రయాణికులకు స్మార్ట్ కార్డులు ఇవ్వాలని,సిబ్బంది నియమకాలు చేపట్టా లని,వన్ బార్ 2019 సర్క్యులర్ అమలుచేసి అక్రమ సస్పెన్షన్ల ఎత్తివేయాలని,సిబ్బందిపై దాడి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమోషన్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, ఆర్టిసి రూట్లలో ప్రైవేట్ ట్రావెల్స్ అక్రమ రవాణా అరికట్టాలని, బస్ స్టేషన్ల ప్రైవేటీకరణ విధానాలు ఆలోచన విరమించాలన్నారు.ఉద్యోగులకు రావలసిన బకాయిలన్నింటినీ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు మాట్లాడుతూ 8 గంటల పని విధానం 13 గంటలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ఉత్తర్వులను రద్దు చేయాలి రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం పెట్టి మహిళలకు మంచి చేసిన చిన్న చిన్న తప్పులు చూపించి కండక్టర్లను సస్పెండ్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రెడ్డి వేణు, బి , వి, రమణ పాల్గొన్నారు ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులు బి,మ్ మోహన్, ఎస్సే రాజు, పి రాజు, నాయుడు, శంకర్రావు, ఎం కుమారి తదితరులు పాల్గొన్నారు.

శక్తి టీంలు అవగాహన

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్.పి ఎస్వీ మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం, శక్తి టీమ్స్ నోడల్ ఆఫీసర్, ఎ.ఎస్.పి మనీషా వంగలరెడ్డి సూచనల మేరకు శక్తి టీమ్ శుక్రవారం పార్వతీపురం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల, మునిసిపల్ ప్రాథమిక పాఠశాల, దత్తుపేటలోని మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్ లోని విద్యార్థులకు పోక్సో చట్టాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, డ్రగ్స్ 1972, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఈగిల్ మరియు బాల్య వివాహం 1098, డయల్ 112 సేవలపై మహిళల రక్షణ చట్టం, ఆన్ లైన్ మోసాలు తగు జాగ్రత్తలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోందని మార్చి 13న శక్తి యాప్ లాంచ్ చేయడమైనదని తెలియచేస్తూ ప్రతి ఒక్క విద్యార్థి శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో వారికి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పార్వతీపురం శక్తి టీం 1 ఇంచార్జ్ మరియు ఎఎస్ఐ లెంక శ్రీనివాసరావు (1154), మహిళా కానిస్టేబుళ్లు నిర్మల, పద్మ శక్తి టీం పాల్గొన్నారు.

మెడికల్ లీవ్‌పై మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : ఇటీవల జరిగిన పదోన్నతి బదిలీల్లో భాగంగా గ్రేటర్ విశాఖ కార్పొరేషన్‌లో శానిటరీ సూపర్వైజర్‌గా పనిచేస్తున్న కె.కిషోర్ కుమార్‌ను గ్రేడ్ 3 మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతి కల్పిస్తూ పార్వతీపురం మున్సిపాలిటీకి సి డి ఎం ఏ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ ఉత్తర్వులు వెలువడి దాదాపు పది రోజులు గడుస్తున్నప్పటికీ నేటికీ ఆయన విధుల్లోకి చేరకపోవడంతో అసలు ఈయన విధుల్లో చేరుతారా లేదా అన్న అనుమానం స్థానిక మున్సిపల్ కార్యాలయ సిబ్బందిలో అనుమానం నెలకొంది.ఇది ఇలా ఉండగా ఇచ్చటకు కమిషనర్‌గా రాబోయే కిషోర్ కుమార్ పార్వతీపురం మున్సిపాలిటీకి వచ్చేందుకు గతంలో ఇక్కడ జరిగిన సంఘటనల పై ఎంక్వయిరీ చేసి వాటిని దృష్టిలో పెట్టుకొని ఇక్కడికి వచ్చేందుకు నిరాకరిస్తున్నారన్న విషయం తెలియ వచ్చింది.ఈయన ముందు నుంచి రాజాం నగర పంచాయతీకి కమిషనర్‌గా వెళ్లేందుకు సుముఖత చూపిస్తున్నారని, ఈ విషయంపై సీడీఎంఏ కార్యాలయం అధికారులు పార్వతీపురంలో కిషోర్ కుమార్‌ను జాయిన్ అవ్వాలని ఆదేశిస్తున్నప్పటికీ ఈయన రాజాం నగర పంచాయతీపై శ్రద్ధ చూపడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఈయన మెడికల్ లీవ్‌పై వెళ్లేందుకు సిద్ధపడుతున్నారని సమాచారం.

మధుమేహం కంటిచూపుకి అతి ప్రమాదకరం

జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి

విశాలాంధ్ర-కురుపాం: ప్రపంచ మదుమేహ దినోత్సవం పురష్కరించుకుని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం లో ఉచిత నేత్ర వైద్య శిబిరం నేత్ర వైద్య అధికారి జి నగేష్ రెడ్డి నిర్వహించారు. కంటి వ్యాధులలో ఒకటైన డయాబెటిక్ రేటినోపతి పరిష్కరించాలని ధ్యేయంగా మధుమేహ దినోత్సవం లో భాగంగా కంటి సమస్యలు వున్న వారికి నేత్ర పరీక్షలు ,నేత్ర వ్కైద్య చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ,మధుమేహం వలన వచ్చే నేత్ర వ్యాధులు పై అవగాహన కల్పించి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి కంటి చూపు కాపాడాల్సిన బాధ్యత జిల్లా అంధత్వ నివారణ సంస్థ చేపడతామని మన్యం జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వ్కైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు.అలాగే ఈ రోజు నిర్వహించిన కంటి వైద్య శిభిరం లలో కేటరాక్ట్(అంతర కుసుమం) టేరిజియం(కొయ్యకండ) వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మరియు సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రుల కి పంపించి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని జిల్లా అంధత్వ నివారణ అధికారి డా సూర్య కౌశిక్ తెలిపారు.ఈ కార్య క్రమం లో ఆరోగ్య మిత్రాలు ఆరోగ్య కార్యకర్తలు, ఆషా కార్య కర్తలు పాల్గొన్నారు.

భైర సాగరం దోమల వ్యాప్తి చెందకుండా డ్రోన్‌తో పిచికారి

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశం మేరకు మక్కువ మండల కేంద్రంలో బైరి సాగరము చెరువుకి దోమల నివారణ కోసం బ్యాసిలీస్ టోరోంజస్ అనే మందు డ్రోన్‌తో పిచికారి చేయటం జరిగింది. దోమలు అభివృద్ధి చెందకుండా నివారణ కోసం దోమల వ్యాప్తి నివారించేదుకు డ్రోన్ ద్వారా పిచికారి చేస్తున్నామని మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శివాజీ నాయుడు తెలిపారు. అనేక రకాల ప్రబలడానికి కారణమైన దోమలను నివారించే కార్యక్రమాలు చేపడుతున్నామని రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటరమణ, రవీంద్ర పాల్గొన్నారు.కింతలవాని పేట చెందిన డ్రోన్ పైలెట్ లోకేష్, కో పైలెట్ జగదీష్ పిచికారి చేయటం జరిగింది.

వోల్‌ట్రాన్ భాగస్వామ్యంతో టాటా ఈవీ మెగా చార్జింగ్ స్టేషన్లు ప్రారంభం

దేవరాపల్లి: ప్రముఖ ఫోర్ వీలర్ ఈవీ తయారీదారు అయిన టాటా.ఈవీ, వోల్‌ట్రాన్ సంస్థ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 కొత్త టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లను ప్రారంభించింది. ఈ సందర్భంగా టాటా ప్రయాణీకుల విద్యుత్ వాహన సంస్థ మరియు టాటా మోటార్స్ ప్రయాణీకుల వాహనాల విభాగం యొక్క చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ బాలజీ రాజన్ మాట్లాడుతూ ఈవీ వినియోగదారులకు అపూర్వమైన సౌకర్యం, విశ్వసనీయత మరియు సవా హామీని అందించేలా రూపొందించబడ్డా యన్నారు. టాటా ఈవీ మెగాచార్జర్‌ల నెట్‌వర్క్‌ను దేశవ్యాప్తంగా 70కి పైగా క్రియాశీలక ప్రాంతాలకు పెంచుతుందని, ఈ కార్యక్రమం ద్వారా, టాటా.ఈవీ, ఛార్జింగ్ పాయింట్ నిర్వహణ సంస్థలతో (సిపివోలు) చురుకుగా భాగస్వామ్యం కుదుర్చుకుని, ప్రధాన అంతర్రాష్ట్ర మార్గాలు మరియు పట్టణ జనసమ్మర్ధ ప్రాంతాలలో అతివేగ ఛార్జింగ్ దారులను (కారిడార్లను) ఏర్పాటు చేస్తోందన్నారు. కంపెనీ యొక్క దీర్ఘకాలిక లక్ష్యం, 2027 నాటికి 4,00,000 కంటే ఎక్కువ ఛార్జింగ్ పాయింట్‌లను వాటిలో 500 టాటా ఈవీ మెగాచార్జర్ స్టేషన్లు ఉంటాయన్నారు. "వోల్‌ట్రాన్ భాగస్వామ్యంతో, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్‌లను శిక్షణ పొందిన ఉద్యోగులతో ఇరవైనాలుగు గంటలూ పనిచేసే మొట్టమొదటి ఈవీ ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ అతివేగ ఛార్జింగ్ కూడళ్లు ప్రధాన నగరాలను అనుసంధానం చేస్తూ, ఈ రాష్ట్రాల్లోని ముఖ్య ప్రాంతాలలో నిరాటంక ఈవీ ప్రయాణాన్ని సాధ్యం చేస్తాయన్నారు. దేశవ్యాప్తంగా 70కి పైగా టాటా.ఈవీ మెగాచార్జర్ లు ఉన్నాయన్నారు. వోల్‌ట్రాన్ ప్రతినిధి రాజా శేఖర్ ఉప్పుటూరి మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ %ఌ% తెలంగాణలోని అన్ని ప్రధాన రహదారుల వెంబడి మా ఉమ్మడి బ్రాండ్‌తో కూడిన టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగాచార్జర్ స్టేషన్ లను ప్రారంభించడానికి టాటా.ఈవీ తో భాగస్వామ్యం అయ్యామని చెప్పారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయవాడ హైవే (ఎన్ హెచ్16) లో శ్రీకాకుళం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఎలూరు మరియు విజయవాడ మధ్య ప్రయాణించే ఈవీ యజమానులు టాటా.ఈవీ , వోల్‌ట్రాన్ మెగా చార్జర్, శ్రీకాకుళం, టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగా చార్జర్, గన్నవరం, టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగా చార్జర్, రాజానగరం, టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగా చార్జర్ అనకాపల్లి వద్ద విశ్రాంతి తీసుకొని చార్జింగ్ చేసుకోవచ్చన్నారు. శ్రీకాకుళం విజయవాడ కారిడార్ వెంబడి ప్రతి స్టేషన్‌లో అధిక విశ్వసనీయత గల ఆరు చార్జింగ్ కనెక్టర్లు, పరిశుభ్రమైన శౌచాలయాలు మరియు కేఫేటేరియాలు ఉన్నాయని చెప్పారు.

ఇంటి ఆవరణలోనే పాఠశాల నిర్వహణ

- బోరుబడ్డ గ్రామంలో విద్యార్థుల అగచాట్లు
- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-అరకులోయ : వికసిత భారత్ అంటూ కేంద్ర ప్రభుత్వం..ఇది మంచి ప్రభుత్వం అంటూ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్న గిరిజన మారుమూల గ్రామాలలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటున్నాయి.78 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో పాఠశాల భవనాలు లేని గ్రామాలు అనేకం ఉన్నాయంటే విస్మయానికి గురికాక తప్పదు.దీనికి ఉదాహరణగానే అరకులోయ మండలం ఇరగాయి పంచాయితీ బొరిబెడ్డ గ్రామాన్ని చెప్పుకోవచ్చు.ఈ గ్రామంలో ఇంతవరకు పాఠశాల భవన నిర్మాణం జరగలేదంటే పాలకుల తప్పిదమో అధికారుల నిర్లక్ష్యమా లేక గిరిజనలు చేసుకొన్న పాపమా అంటూ ఆదివాసీ గిరిజనలు చెప్పుకుంటున్నారు.ఈ గ్రామంలో సుమారు 20 మందికి పైగానే విద్యార్థులు ఉన్నారు.గ్రామంలో పాఠశాల భవనం లేక పోవడంతో ఓ నివాస గృహం ఆవరణలో పాఠశాల నిర్వహణ కొనసాగుతుంది.దీనివలన చిన్నారులు విద్యను అభ్యసించడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. గృహంలోనే పాఠశాల నిర్వహణ వల్ల గృహవాసులు కూడా ఇబ్బందులు పడవలసి వస్తుంది.తమ నిత్య కార్యకలాపాల కోసం గృహవాసులు ఇంట్లోకి వెళ్లి బయటికి తరచూ వస్తూ ఉండటం వల్ల విద్యార్థులు ప్రశాంతంగా విద్యనభ్యసించలేకపోతున్నారు. అనవసరమైన వాటికి కోట్లు కోట్లు ఖర్చు పెట్టే ప్రభుత్వ పాలకులు ఓ చిన్న పాఠశాల భవన నిర్మాణం కోసం ఎందుకు నిధులు వ్యయం చేయడం లేదని విద్యార్థి సంఘాల నాయకులు,విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.మండల అధికారులకు బొరుబెడ్డ గ్రామంలో పాఠశాల భవనం లేదనే విషయం తెలియదా అంటూ విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.ఎన్నికల సమయంలో ఓట్ల కోసం గ్రామానికి వచ్చే రాజకీయ పార్టీ నేతలకు కూడా ఇక్కడ పాఠశాల భవనం లేని విషయం నిజంగా తెలియదా అంటూ గిరిజన సంఘాల నాయకులు సైతం రాజకీయ నాయకులపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు.ఇప్పటికైనా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్,జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,పాడే ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ గిరిజన విద్యార్థుల విద్యా భవితను దృష్టిలో పెట్టుకొని వారి భవిష్యత్తు అంధకారమయం కాకుండా తక్షణమే స్పందించి బొరుబెడ్డ గ్రామంలో పాఠశాల భవన నిర్మాణానికి తక్షణ చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థి సంఘాల నాయకులు,గిరిజన సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు.

1.11 లక్షల రూపాయల నిధులతో రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ

- నూతి బంధ, చెక్క రాయి బంధ గ్రామాల మధ్య సాకారం కానున్న రహదారి కల
- లంబసింగి సర్పంచ్ శాంతి కుమారి, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి

విశాలాంధ్ర-చింతపల్లి : ఆంధ్ర కశ్మీర్ లంబసింగి పంచాయతీలోని నూతి బంధ, చెక్క రాయి బంధ గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న రహదారి సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించనుందని లంబసింగ్ సర్పంచ్ కొర్ర శాంతి కుమారి, ఎంపీటీసీ సభ్యురాలు రావుల నాగమణి అన్నారు. నూతి బంధ, చెక్క రాయి బంధ గ్రామాల నడుమ 1.3 కిలోమీటర్ల బి టి (తారు) రహదారి నిర్మాణ పనులకు ఒక కోటి 11 లక్షల వ్యయంతో నిర్మించనున్న నిర్మాణ పనులకు కూటమి పార్టీలకు చెందిన నాయకులతో కలిసి వారు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలకు అవసరమైన త్రాగునీరు, అదే క్రమంలో రహదారుల కల్పనకు కృషి చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే నేడు నూతి బంధ, చెక్క రాయి బంధ గ్రామాల నడుమ నున్న సుమారు 1.3 కిలోమీటర్ల రహదారిని బీ టీ (తారు) రహదారి గా మలచేందుకు ఒక కోటి 11 లక్షల నిధులు మంజూరు కావడం నేడు ఆ పనుల ప్రారంభానికి భూమి పూజ చేయడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే ఈ పనులు పూర్తి చేసి రహదారిని అందుబాటులోకి తీసుకురానున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ మాజీ సర్పంచ్ కొర్రా రఘునాథ్, వైసీపీ సీనియర్ నాయకుడు రావుల సూకరాజు, పీసా కమిటీ మండల కన్వీనర్ సరమండ వెంకట నాగరాజు, జిల్లా యూత్ అధ్యక్షులు లోచల ప్రసాద్, మాజీ ఎంపీటీసీ దేపూరి గిరిబాబు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు కిముడు లక్ష్మయ్య, ఐటీడీపీ అధ్యక్షుడు వరి కోటి మహేంద్ర, స్థానిక పీసా అధ్యక్షులు రాజా, కూటమి పార్టీలకు చెందిన ఇతర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-కూనవరం : గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ఈరోజు కూనవరం శాఖ గ్రంథాలయంలో లైబ్రరీయన్ గోవిందరాజులు అధ్యక్షతన ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎచ్చు రవి గ్రంథాలయానికి ఆరు కుర్చీలను వితరణగా అందించారు. వారం రోజులపాటు జరిగేయి వారోత్సవాల్లో విద్యార్థులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని గోవిందరాజులు కోరారు. పుస్తక పఠనం మేధాసంపత్తికి మూల కారణమని రిటైర్డ్ ఉపాధ్యాయులు నోముల వెంకటస్వామి మాస్టారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు దాసరి నరేంద్ర, హై స్కూల్ ఉపాధ్యాయులు జహంగీర్, దివ్య ,భవాని, వి.ఆర్ పురం గ్రంథాలయ సహాయకులు సత్యారపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కురుపాం : కురుపాంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా

ప్రారంభమయ్యాయి. శుక్రవారం స్థానిక గ్రంథాలయంలో లైబ్రరీన్ అమ్మనబోలు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నాయకుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలార్ రంజిత్ కుమార్, టీడీపీ మండల కన్వీనర్ కేవీ కొండయ్య దీపం వెలిగించి ప్రారంభించారు. గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఎంతగానో దోహదపడతాయని గ్రంథాలయాలను విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కోలా రంజిత్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ కె సుష్మిత తదితరులు పాల్గొన్నారు. ఈనెల 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవ జరుగుతాయని లైబ్రరీన్ శ్రీనివాసరావు తెలియజేశారు.

గంగవరం : గంగవరంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా, మొదటి రోజు భారత తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె. అక్కమ్మ (స్థలదాత) మరియు గంగవరం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినిలు ఆర్. వరలక్ష్మి, సిహెచ్. రాజ్యలక్ష్మి, బి.వెంకటలక్ష్మి పాల్గొన్నారు. వారు నెహ్రూ చిత్రపటానికి మరియు సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ

వారోత్సవాల ఉద్దేశ్యం, వారంతా నిర్వహించబడే కార్యక్రమాలు, పోటీలు గురించి పాఠకులకు మరియు విద్యార్థినులకు గ్రంథాలయ అధికారి బి.గంగాభవాని సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా జరగబోయే వివిధ పోటీలలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని కూడా సూచించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పాఠకులకు మరియు పిల్లలకు స్నాక్స్ అందజేయడంతో కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

వై.రామవరం : వై.రామవరం శాఖా గ్రంథాలయంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంబించారు. లైబ్రేరియన్ సత్యవతి

ఆధ్వర్యంలో బాలల దినోత్సవంను పురస్కరించుకుని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రంథాలయ పఠనంతో విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. ఈనెల 20 వరకు వారోత్సవాలలో పలు కార్యక్రమాలు జరుగుతాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో శుక్రవారం ఆశ్రమ పాఠశాల ప్రభుదాస్ జెండావిష్కరణ చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈసందర్భంగా కనీస వేతనాలు సలహామండలి డైరెక్టర్ టి సుబ్బారావు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన దేవాలయాలు వంటివని,దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దన్నీరావు, గ్రంథాలయ అధికారిణి ఎస్ సునీత, ఓస్ కె సుబ్బారావు,విద్యార్థులు పాల్గొన్నారు.

వరి కోతలు తర్వాత పొలంలో లాభదాయకమైన పంటలు వేసుకోండి

మండల వ్యవసాయ అధికారి డి గిరిబాబు

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్త వీధి మండలం డోకులూరు గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి డీ గిరిబాబు అన్నారు. ఈ కార్యక్రమం లో రైతులకి బృంద విన్యాసాలు చేయించడం జరిగింది. దీనితో పాటు వరి పంటలు కోతలు ముగియగానే తర్వాత ఎ ఎ పంటలు లాభదాయకమో రైతులకు మండల వ్యవసాయ అధికారి డి గిరిబాబు రైతులకి వివరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు నాగశంకర్, గిరిజన వికాస్ సిబ్బంది సత్యనారాయణ, పూజారి బాలురాజు, రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలకు కుళ్లిన గుడ్లు...!

- సహజమే అంటున్న కార్యకర్త మండిపడుతున్న తల్లిదండ్రులు

- సూపర్వైజర్ల పర్యవేక్షణ ఎక్కడ...?

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: పార్వతీపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సూపర్వైజర్ల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనబడుతుంది. చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీలో ఎక్కడపడితే అక్కడ అవకతవకలు జరుగుతున్న వాటిని నియంత్రించే నాథుడే కరువయ్యాడు. చివరకు కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పంపిణీ చేసే గుడ్లను సైతం కుళ్ళిన గుడ్లను ఇస్తున్నారంటే ఎంత పర్యవేక్షణ లోపంగా అంగన్వాడీ కేంద్రాలు నడుస్తున్నాయో అర్థం అవుతుంది. ఇందుకు సంబంధించి జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో గల పెద బోండాపల్లి గ్రామంలో గల అంగన్వాడిబి4 సెంటర్లో కుళ్ళిన గుడ్లు చిన్నారులకు ఇవ్వడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇదేంటని చిన్నారుల తల్లిదండ్రులు కార్యకర్తను ప్రశ్నించగా ఇటువంటివి సహజంగా జరుగుతుంటాయని ఒకటి రెండు గుడ్లు కూలిన మాత్రాన ప్రాణాలు పోతాయని కార్యకర్త అనడం విచారకరం .వాస్తవ విషయాలను పరిశీలిస్తే గడిచిన రెండు నెలల నుంచి అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా అవుతున్న గుడ్లు చాలావరకు కూలిపోయిన గుడ్లు వస్తున్నాయి. దీనిపై గ్రామానికి చెందిన బాధితురాలు సవరపు దేవి తన చిన్నారి రితిష కోసం కార్యకర్త ఇచ్చిన గుడ్లను ఇంటికి తీసుకెళ్ళింది వాటిని ఉడకబెట్టే ప్రయత్నంలో భాగంగా దుర్వాసన రావడంతో ఇదేంటని కార్యకర్తను ప్రశ్నించగా అప్పట్లో ఆమెను సర్ది చెప్పారు .ఇది జరిగిన కొద్ది రోజులకే మరలా అదే విధంగా కుళ్ళిన గుడ్లు పునరావృతం కావడంతో బాధితురాలు కొందరు తల్లితండ్రులు గర్భిణీలు బాలింతల సహాయంతో గ్రామ పెద్దలకు విషయాన్ని చేరవేశారు. చిన్నారులకు సంబంధించి 7 నెల వయసు నుంచి మూడేళ్ల వరకు ఇంటికి పౌష్టికాహారాన్ని ఇస్తారు ఇందులో భాగంగా తొలివారం పచ్చ రంగు రెండు వారం ఎరుపు మూడో వారం బ్లూ నాలుగో వారం పింక్ కలర్ రంగులతో కూడిన గుడ్లను సరఫరా చేస్తారు దీంతో పాటు బాలమృతం పథకం కింద గర్భిణీలకు అవసరమైన వాటిని అందిస్తారు ఈ ప్రక్రియ అంతా సజావుగా జరుగుతున్న గుడ్ల విషయానికొస్తే మాత్రం కుళ్ళిన పాడైపోయిన గుడ్లు అందుతున్నాయని ఎక్కడికి అక్కడ బలంగా ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై సంబంధిత అధికారులకు వివరణ కోరగా గుడ్లు సరఫరా సక్రమంగా కేంద్రాలకు జరుగుతుందని అయితే ఇంటికి ఇచ్చే వాటిలో సకాలంలో వాటికి ఉపయోగించకపోవడం వల్ల కాంత జాప్యం జరిగి అవి పాడయ్యే అవకాశం ఉంది తప్ప పంపిణీలో కాదని వివరించారు ఏది ఏమైనా పర్యవేక్షణ పై ప్రత్యేక దృష్టి సారిస్తే గాని ఈ వ్యవహారం పరిష్కారం కాదని పలువురు గర్భిణీలు బాలింతలు అంటున్నారు.

షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం వెంటనే ప్రకటించాలి

- రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ నేరవెర్చాలి

- ఏపీ ఆదివాసి జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర డిమాండ్

విశాలాంధ్ర-చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర 6వ రోజు చింతూరు డివిజన్ లో ముగింపు సభ, చింతూరులో జరిగింది. అనంతరం చింతూరు ఐటీడీ ఏ వరకు ర్యాలీ గా వచ్చి ప్రాజెక్ట్ అధికారికి ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర రథసారధి రామారావు దొర షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేయాలి అని, అలాగే రంపచోడవరం కేంద్రం గా ఆదివాసీలకు ప్రత్యేక జిల్లా ఇవ్వాలని వినతి పత్రం ఇచ్చారు. సందర్భంగా మాట్లాడుతూ.. అధికారంలోకి ఒచ్చి ఏడాదిన్నర అయ్యింది. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసీల ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలన్నారు. మెగా డి ఎస్ సి ఆదివాసీలదగా డి ఎస్ సి చేశారన్నారు. జనవరిలో మరో డి ఎస్ సి అంటున్నారు. మరి ఆదివాసీలకు మీరిచ్చిన హామిలు ఏమయ్యాయి? అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ప్రశ్నించారు. హామీలు నెరవేర్చే వరకు ఉద్యమం ఆగదని, తమ ఉద్యగాలు దోచుకున్నవారే తమ బడిలో మా పిల్లలకు పాఠాలు చెప్పడం ఇది మరో దగా అని స్పష్టం చేశారు. దీనిని తీవ్రంగా వ్యతిరేకస్తున్నామని, డిసెంబర్ నుండి ఏజెన్సీ విద్యాసంస్థల బందు చేసి గొ బ్యాక్ నాన్ ట్రైబల్ టీచర్లు ఉద్యాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 3జిఓ పునరుద్దరణ హామి ఏమీ వెంటనే షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం రూపంలో వెంటనే కార్యరూపం దాల్చాలని, ముంపు మండలాలను రంపచోడవరం జిల్లా చేసి కారం తమ్మన్న దొర పేరిట రంపచోడవరం కేంద్రంగా మరో ఏజెన్సీ జిల్లా ఏర్పాటు చేయాలని, పోలవరం బాధిత కుటుంబాలకు పూర్తి న్యాయం చేసిన తరువాతే ప్రాజెక్టు పనులు చేపట్టాలని, ప్రతికుటుంబానికి భూమి లేని వారికి ఎకరం భూమి, ప్రతికుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. మెగా డి ఎస్ సి నాన్ ట్రైబల్ టీచర్లను ఏజెన్సీ నుడి మైదానప్రాంతానికి పంపించి, స్థానిక ఆదివాసీలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. చింతూరు డివిజన్లో విజయవంతంగా ముగిసిన ఈ ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర రంపచోడవరం డివిజన్లో కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జె ఎ సి రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని, శ్రీకాకుళం, సీతంపేట చేరే లోపు ఆదివాసీల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ జాతీయ నాయకులు మడివి నెహ్రూ, డివిజన్ చైర్మన్ జల్లి నరేష్,డివిజన్ వైస్ చైర్మన్ లు వెటకాని మల్లయ్య,కారం సాయి,మడివి రాజు,ముర్ల కనక రెడ్డి,పాయం లక్ష్మణ్,సర్పంచ్ లు పాయం చంద్రయ్య,బి.సుభాలక్ష్మి రవ్వ,భద్రమ్మ చింతూరు మండల జేఏసీ చైర్మెన్ పొడియం రామకృష్ణ, కాక సీతారామయ్య, , పద్దం అర్జున్, మాజీ ఎంపిటిసి బొక్కలి ప్రసాద్, మాజీ సర్పంచ్ సోయం కన్నయ్య, చట్టి సర్పంచ్ తుర్రం రామయ్య, తుర్ర ముత్తయ్య,తూర్రం నీలయ్య నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల అభివృద్ధే కూటమి లక్ష్యం..

రాష్ట్ర విప్ తోయక జగధీశ్వరి

విశాలాంధ్ర-కురుపాం : పాడి రైతుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా విశేష కృషి చేస్తుందని రాష్ట్ర విప్ తోయక జగధీశ్వరి అన్నారు. శుక్రవారం కురుపాం మేజర్ పంచాయతీ పరిదిలోని సీతంపేటలో మండల పశువైద్యులు డా శైలజ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోస వ్యాధులు చికిత్స శిభిరం మరియు ఆడ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆడ దూడల ప్రదర్శన విప్ సందర్శించారు. ఉచితంగా మందులు పంపిణి చేశారు. అలాగే ఉత్తమ ఆడ దూడలు ఉన్న రైతులకు బహుమతులు అందచేశారు. లింగ నిర్ధారిత ఇంజక్షన్ ద్వారా జన్మించిన దూడలు ప్రదర్శించారు. లింగ నిర్ధారిత ఇంజక్షన్ పశువులకు వేయించడం వల్ల మంచి జన్యు పరమైన దూడలు పుడతాయాన్ని తెలిపారు. అలాగే గర్భకోస సమస్యలు ఉన్న పశువులకు ఉచిత చికిత్స , ఉచిత మందులు పంపిణి చేస్తామని తెలిపారు. గర్భకోస వ్యాధులు ఉన్న పశువులు వల్ల పాడి రైతు నష్టపోతారని, పశువులు జీవిత కాలం లో ఈతల సంఖ్య తగిపోయి అనారోగ్యానికి గురవ్వుతాయాని పాల దిగుబడి తగిపోతాయాని, రైతులు ఈ వ్యాధుల దృష్ట్యా జాగ్రత్త వహించి పశు వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 25 పశువులకు ఉచిత గర్భకోస చికిత్స నిర్వహించామని తెలిపారు. ఎఎంసి ఛైర్మెన్ కద్రక కళావతి మాట్లాడుతూ త్వరలో మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్య అతిధి కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి గారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పాడి రైతులలో అవగహన కార్యక్రమాలు నిర్వహించి పాడి రైతులలో ఆర్థికనష్టం నుండి కాపాడాలని సూచించారు, అలాగె కూటమి ప్రభుత్వం వచ్చాక లింగ నిర్ధారిత ఇంజక్షన్ 500 రూపాయలు ఉన్న ఇంజక్షన్ ఖరీదు కేవలం పాడి రైతుల సౌలభ్యం కోసం 150 రూపాయలకే అందిచడం జరుగుతుంది అని తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 170 పశువుల గోశాలలు ఇవ్వడం జరిగింది అని, పశువులకు పశుభీమా ఇన్సూరెన్స్ 80 శాతం సబ్సిడీ తో ఇవ్వడం జరుగుతుంది అని, పశువుల దాణా 50 శాతం సబ్సిడీ తో రైతులుకు అందివ్వడం జరుగుతుంది అని తెలిపారు, ప్రతీ గ్రామనికి పశువుల నీటి తోటేలు ఇవ్వడం జరిగింది అని, పాడి రైతుల ఆర్థికంగా అభివృద్ధి చేకూరె దిశగా కూటమి ప్రభుత్వం ముందు అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ గుంటముక్కల అఖిలేష్, మండల పశువైద్యసిబ్బంది, నాయకులు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, బలగ రామకృష్ణ, రామకృష్ణ, పాడిరైతులు పాల్గున్నారు.

పేదల ఇళ్ళకోసం మాట్లాడే నైతికహక్కు కూటమికి లేదు

పట్టణాలలో రెండు,పల్లెల్లో మూడు సెంట్లతో ఇళ్ళు నిర్మించారా అంటూ ప్రశ్నించిన రాజన్నదొర

విశాలాంధ్ర-సాలూరు : రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల ఇళ్ళకు గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించామని కూటమి ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం భావ్యం కాదని మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర హితవు పలికారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా అధికారం లోకి వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్లయితే అర్హులైన వారందరికీ పట్టణంలో రెండు,పల్లెల్లో మూడు సెంట్లు స్థలాన్ని పంచిపెట్టి పక్కా ఇళ్ళు నిర్మిస్తామని హామీ ఇచ్చారన్నారు.ఆ హామీని అమలు చేశారా అని ప్రశ్నిస్తున్నానన్నారు.వైకాపా ప్రభుత్వం హయాంలో ఇళ్ళ స్థలాల కోసం స్థలం సేకరించి,కొంత కొనుగోలు చేసి పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు పేదలకు పంచిపెట్టారన్నారు.ఆ స్థలాలలో ఇంటి నిర్మాణాలు కొంతమంది త్వరితగతిన పూర్తిచేయగా మరికొంత మంది ఆర్థిక ఇబ్బందులు వలన కాలక్రమేణా పూర్తిచేశారన్నారు.వారందరికీ ఇండ్లను గత ప్రభుత్వం మంజూరు చేస్తే కూటమి ప్రభుత్వం ఇండ్లను నిర్మించి గృహప్రవేశాలు జరిపామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.గత ప్రభుత్వం హయాంలో మంజూరు చేస్తే కూటమి ప్రభుత్వం హయాంలో పూర్తయ్యాయని చెప్పుకుంటే బాగుండేదన్నారు.అలా కాకుండా మూడు లక్షల ఇండ్లను తామే నిర్మించామని కూటమి నాయకులు చెప్పుకోవడం సరికాదన్నారు. ఇటీవల చేసిన గృహప్రవేశాలు పట్టణంలో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల లో నిర్మించిన ఇళ్ళేనా కాదో చూసుకోవాలన్నారు. పేదవాళ్ళకు గత ప్రభుత్వం హయాంలో జరిగిన మేలు ను తాము చేశామంటూ చెప్పుకోవడానికి సిగ్గుపడకపోవడం చిత్రంగా ఉందన్నారు. పాంచాలి బ్రిడ్జ్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా మంజూరు అయితే తరువాత వచ్చిన తెదేపా ప్రభుత్వం పనులు ప్రారంభించందన్నారు. బ్రిడ్జి పనులు పూర్తిచేసింది వైకాపా ప్రభుత్వ హయాంలో అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అట్టహాసంగా ప్రారంభించారన్నారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనులు నేడు ఒకొక్కటిగా పూర్తయితే వాటిని తామే చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.

వాతావరణ మార్పులతో ప్రజలే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

మారుతున్న వాతావరణ మార్పుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి.

కాచి చల్లార్చిన నీరు, వేడి పదార్థాలను మాత్రమే భుజించాలి

వృద్ధులు, చిన్నారులు విధిగా ఉన్ని దుస్తులు ధరించాలి

లోతు గెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భార్గవి.

విశాలాంధ్ర-చింతపల్లి : మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రబలుతున్న వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ఏ. భార్గవి అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బెన్నవరం పంచాయతీ రేగళ్ల గ్రామంలో శుక్రవారం 104 వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైద్యాధికారిని డాక్టర్ భార్గవి గ్రామంలోని ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రజలకు అవసరమైన వైద్య చికిత్సలు నిర్వహించారు. అదే క్రమంలో స్థానిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వైరల్ జ్వరాలతో పాటు, చర్మవ్యాధులు, శ్వాస కోస, ఉదర సంబంధ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ వాతావరణ పరిస్థితులపై అవగాహన పెంచుకొని కాచి చల్లార్చిన గోరువెచ్చని నీటిని త్రాగాలన్నారు. అదే విధంగా వేడి పదార్థాలను మాత్రమే భుజించాలన్నారు. వృద్ధులు, చిన్నారులు, శ్వాస కోస, ఉదర సంబంధిత బాధితులు విధిగా ఉన్ని దుస్తులు ధరించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ ఈవి రమణ, ఏఎన్ఎంలు కే చిన్నతల్లి, ఎం గున్నమ్మ, 104 వాహనం (అంబులెన్స్) డీఈవో పోతల త్రినాధరావు, 104 వాహనం డ్రైవర్ (పైలెట్) సాగరిక దేముడు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆహార నియమంతో మధుమేహం మాయం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : ఆహార నియమాలు పాటించి జంక్ ఫుడ్ లకు దూరంగా ఉంటే మధుమేహాన్ని ప్రారంభంలోనే నియంత్రించవచ్చని ఇది ప్రాణాంతక వ్యాధి కాదని బంధలుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శంకర్రావు అన్నారు. ప్రపంచ దయాబెటిస్ దినోత్సవం సందర్భంగా పి. హెచ్.సి పరిధిలో గల గోపాలపురం గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. చంద్రన్న సంచార శిబిరంలో రోగులకు ముఖ్యంగా వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి యొక్క మధుమేహ వివరాలను పరీక్షించారు. వృద్ధుల్లో చక్కర శాతం ఏ విధంగా ఉంది, ఎటువంటి మందులను ఉపయోగించాలి ప్రభుత్వం మధుమేహ నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలపై వారిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఆహార నియమావళి పాటించి క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు. సుమారు 65 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం గర్భిణీలకు చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్య సిబ్బందితో పాటు ఏఎన్ఎంలు ఉన్నారు.

ఇప్పలవలస గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం గ్రామసభ నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలో ఇప్పలవలస గ్రామపంచాయతీలో శుక్రవారం సర్పంచ్ చింతల లక్ష్మణరావుఅధ్యక్షతన ప్లానింగ్ ప్రాసెస్ లో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేయడం అయినది,.ఈగ్రామ సభలో సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు, వేతనదారులు వార్డు మెంబర్లు, పెద్దలంతా హాజరై గ్రామానికి కావలసిన పనులు గూర్చి చర్చించి ఆమోదం తెలిపినట్లు ఏపీఓ బాలకృష్ణ జెఈ సోమేశ్వరరావులు తెలిపారు. ఈకార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం : అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కుమార్తె లక్ష్మీరమ్య, అనంతబాబు దంపతులను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆశీర్వదించారు. శుక్రవారం భోగాపురంలో రిసెప్షన్ వేడుకలు జరగగా, ఈకార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడుగారితో కలిసి ఎమ్మెల్యే విజయ్‌చంద్ర పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలంటూ ఆసీస్సులందచేసారు.

ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ప్రభుత్వ విప్

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలంలో ఉన్న టిక్కబాయ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను శుక్రవారం నాడు ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల యొక్క విద్యాసామర్థ్యాలను పరిశీలించారు. వసతులు అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా అని మెను ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. పరిశ్రమ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆర్వో ప్లాంట్ ను మరియు మరుగుదొడ్లు ను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసి చైర్ పర్సన్ కద్రక కళావతి, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, మండ సర్పంచ్ హైమావతి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

బి పి ఎస్ స్కీమును సద్వినియోగపరచుకోండి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పట్టణ ప్రజల కోసం ప్రభుత్వం విడుదల చేసిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమును ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని మున్సిపల్ కమిషనర్ జె.శ్రీనివాసరాజు, పట్టణ ప్రణాళిక విభాగ సూపర్వైజర్ సిహెచ్.నారాయణరావు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతి లేకుండా కట్టిన బిల్డింగ్స్, ప్లాన్ కి డివియేషన్ ఉన్న బిల్డింగ్స్ - ఒకేసారి రెగ్యులరైజ్ చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. జనవరి ఒకటి 1985 నుంచి ఆగస్ట్ 31,2025 మధ్య కట్టిన, తర్వాత కట్టిన నిర్మాణాలు మున్సిపల్ పరిధిలో ఉన్న భవనాలు, భూతగాదాలలో నిర్మాణాలకు ఈ స్కీం వర్తిస్తుందన్నారు.దీనికి సంబంధించి రిజిస్టర్డ్ సేల్ డీడ్ కాపీ,ఈ.సి, మార్కెట్ వేల్యూ సర్టిఫికెట్స్, ప్లాన్ కాపీ (ఉంటే), బిల్డింగ్ ఫోటోలు, స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్, ఇండెంనిటీ బాండ్,అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ప్లాట్ సైజ్, డివియేషన్, ల్యాండ్ విలువ ఆధారంగా చార్జీలు చెల్లించాలని, అప్లై చేసే సమయంలో 10,000 ముందస్తు చెల్లింపు తప్పనిసరి అన్నారు. పాత భవనాలకు 1997 లోపల ఉన్నవైతే 25 శాతం తగ్గింపు వర్తిస్తుందన్నారు. స్లమ్ ప్రాంతాలు కు 50 శాతం తగ్గింపు వర్తిస్తుందన్నారు. నోటిఫికేషన్ వచ్చిన తేదీ నుంచి 120 రోజుల్లోపుగా అప్లై చేసుకోవాలని తెలిపారు.

అభివృద్ధికి ఆమడదూరంలో కుటకరాయి, లింగవరం గ్రామాలు

విశాలాంధ్ర-దేవీపట్నం : ఆధునిక కాలం లో స్వాతంత్ర్యం వచ్చి దశబ్దాలు దాతుతున్న గిరిజనాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే చందం కు పైన చెప్పిన ఈ రెండు గ్రామాలు ఉదాహరణ అని చెప్పొచ్చు. ఈ రెండు ఒకటి లింగవరం గ్రామం పునరావాసం ముందు దేవీపట్నం గ్రామ పంచాయతీ లో మారుమూల శివారు గ్రామం కాగా కుటక రాయి చొప్పకొండ పంచాయితీ లోని కుగ్రామం. పాపికొండలు అభయారణ్యం లో ఈ రెండు గ్రామాల్లో కొండ రెడ్డులు సామాజిక వర్గాలుకు చెందిన పి వి టి గిరిజనులే నివాసం ఉంటున్నారు. వీరు కట్టు బొట్టు ఆహార శైలి భిన్నంగా ఉంటుంది. ప్రభుత్వం అందించే వాటి కన్నా వారు పండించుకొనే వాటినే ఆధారంగా వీళ్ళు జీవిస్తారు. ఆ గ్రామానికి ఎన్నో మార్లు రోడ్డు వేశారు. ఎత్తయినా ప్రదేశం లో ఎత్తు పల్లాలు అధికం గా ఉన్న కారణం గానో కాంట్రాక్టర్ నిర్వాహకం వలనో వేసిన రోడ్లు మూన్నాళ్ళ ముచ్చటగా మారి అనతికాలం లోనే శిదిలావస్థ కు చేరి పాదచ్చారులు కు కూడా దుర్భేజ్యంగా మారి రోడ్లు పాడై పోయాయి. ఇటీవల ఇరు గ్రామాల ప్రజలు ఐటిడిఏ పి ఓ ను కలసి రోడ్డు దుస్థితి ని వివరించి మా గ్రామాలకు రోడ్డు వేయండి అంటూ విన్నవించు కున్నారు. అత్యవసరఆరోగ్య పరిస్థితులు ఏర్పడితే అంతే సంగతులు ఆధునిక యుగంలో కూడా నాటు వైద్యం మీదే ఆధారపడి జీవించటం అలవాటైపోయింది. సర్కారు వైద్యం వీరికి అందని ద్రాక్ష లా మారిదంటే అతిశయోక్తి గాదు. విద్య వారంలో మూడు రోజులే మరో మూడు రోజులు పంతులు గారి దయాదాక్షిణ్యాల పై ఆధార పడి ఉంటుంది. ప్రభుత్వం, అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం పరిపాటి. రోడ్డు లు సరిగ్గా లేక అభివృద్ధి నిరోధకాలు మారిన నేపథ్యంలో లో ఇటీవల అధికారులను కలసి నప్పుడు తమ గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించమని గిరిజనులు కోరినట్టు తెలిసింది. వారి విజ్ఞప్తి ఏలిన ఇకనైనా వింటారా వేచి చూడాలి.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం పట్టణ పరిధి మొత్తం శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని పార్వతీపురం పట్టణ ఎలక్ట్రికల్ ఎఈ సిహెచ్ దివ్య (ఎపిఈపిడిసిఎల్) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్వతీపురం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/ ఆపరేషన్ వారి ఆదేశాల మేరకు కొత్తవలస 11కెవి ఫీడర్, గోపాల్ దాస్ పేట 11కెవి ఫీడర్ పైన ఉన్న వీధులకు ఆర్.డి.ఎస్.ఎస్ వర్క్ లో భాగంగా కొత్త లైన్లు పనులు జరుగుతున్న కారణంగా ఆ ఫీడర్ పైన ఉన్నటువంటి ఇందిరా కాలనీ, గంటా వీధి, చినమాదిగ వీధి, నిర్మలా కాలనీ, దేవాంగుల వారి వీధి, బంధం వారి వీధి, టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డు, బరాటం వీధి, కంగటి వీధి, నెయ్యిల వీధి, బోటు వీధి, పాత బస్టాండ్, దంగిడి వీధి, అమ్మి గారి కోనేరు, ఎస్ఎన్ఎం నగర్, దుర్గ గుడి రోడ్డు, తూర్పు వీధి, కాకర్ల వీధి, గడి వీధి, కొత్త వీధి, రాయగడ రోడ్, వెంకటేశ్వర కాలనీ, గాసీ వీధి, పరమేశ్వరి నగర్, జట్టు ఆశ్రమం, సూర్య పీఠం వరకు కొత్తవలస మెయిన్ రోడ్, మణికంఠ కాలనీ, సాయిరాం కాలనీ, నవిరి, గిజబ కాలనీల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది కావున నవంబర్ 11వ తేదీ మంగళవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుంది కావున పురప్రజలు అంతరాయానికి సహకరించవలసినదిగా ఆమె కోరారు.

భగవాన్ బిర్సా ముండా జయంతి సభను, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను జయప్రదం చేద్దాం

- ఈనెల 16న పాడేరులో బిర్సా ముండా విగ్రహ ప్రతిష్టకు మన్యవాసులంతా తరలి వెళ్దాం.

- బిజెపి కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు ప్రభాకర్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలయ్య పడాల్, శ్రీనివాసరావు

విశాలాంధ్ర-చింతపల్లి : భగవాన్ బిర్సా ముండా 150వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పాడేరులో నిర్వహించ తలపెట్టిన సభ, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను జయప్రదం చేసేందుకు అధిక సంఖ్యలో గిరిజనం పాడేరు తరలి రావాలని బిజెపి కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు జైతి. ప్రభాకర్, ఆ పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోనంగి బాలయ్య పడాల్, కదుళ్ల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని ఈనెల 16న ఆదివారం పాడేరులో నిర్వహించ తలపెట్టిన సభ, బిర్సా ముండా విగ్రహ ప్రతిష్ట ను జయప్రదం చేసేందుకు జనసమీకరణ కోసం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ (పెదబరడ, చింతపల్లి, తాజంగి, లంబసింగి, కొమ్మంగి. ఎర్ర బొమ్మల, కిటుముల) లలోని పలు గ్రామాలలో సుడిగాలి ప్రచారం పర్యటన చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలోకి వెళ్లి ఈ నెల 16న (ఆదివారం) భగవాన్ బిర్సా ముండా విగ్రహ ప్రతిష్టకి, అదే క్రమంలో నిర్వహించు సభను జయప్రదం చేసేందుకు మన్యవాసులంతా అధిక సంఖ్యలో తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన గిరిజన మహిళలు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సంబంధించిన కోర్సులను అందిపుచ్చుకోవాలి

విద్యార్థులకు సూచించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ విజయభారతి

విశాలాంధ్ర-చింతపల్లి : ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సంబంధించిన కోర్సులను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి అన్నారు. పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి సహకారంతో పిఎం ఉష సౌజన్యంతో సర్టిఫికెట్ కోర్స్ , డేటా ఎనాలసిస్ కోర్సులను గడచిన ఐదు రోజులపాటు విద్యార్థులు విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. చివరి రోజైన (ఐదవ రోజు) శుక్రవారం కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి మాట్లాడుతూ ఇంతటి అద్భుతమైన కార్యక్రమాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో ఏవైతే కోర్సులు ఉద్యోగాలకు ఉపయోగపడుతున్నాయో అటువంటి కోర్సులను యాజమాన్యం శ్రద్ధ తీసుకుంటుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముగింపు సభలో డేటా ఎనాలిటిక్స్ ట్రైనర్ కె.వి శ్రీకృష్ణను అధ్యాపకులతో కలసి ఆమె ఘనంగా సన్మానించారు. గడచిన ఈ ఐదు రోజుల వారి సేవలను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ డాక్టర్ వి రమణ, ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ అధ్యాపకురాలు డాక్టర్ డి. కెజియా, కెమిస్ట్రీ అధ్యాపకులు ఐ.రవీంద్ర నాయక్, కన్వీనర్ వి.ఈశ్వరరావు, కో కన్వీనర్ శ్రీనివాసరాజు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టర్ పాల్ రాజ్ జయంతి వేడుకలు

ఎటపాక: డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ వ్యవస్థాపకులు రెవ. డా. ఎస్. పాల్ రాజ్ గారి 82వ జయంతి ఎటపాక మండలం మేడువాయిలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన సతీమణి శ్యామల రాణి ,వైస్ చైర్మన్, మనవడు వి. రాజశేఖర్ కరెస్పాండెంట్‌గా హాజరై కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు. ముందుగా క్యాంపస్‌లో ప్రతిష్టించిన పాల్ రాజ్ గారి విగ్రహానికి పుష్పమాలలు అర్పించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడిన శ్యామల రాణి "పాల్ రాజ్ దూరదృష్టి, సేవాభావం కలిగిన మహనీయులు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి కోసం పాఠశాల, జూనియర్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల స్థాపించడం ద్వారా వేలాది మంది విద్యార్థులకు వెలుగునిచ్చారు. 2004లో వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేసి ప్రజా సేవలో నిలిచారనీ, విద్య, కవిత్వం, సామాజిక సేవ వంటి అనేక రంగాల్లో ఆయన బహుముఖ ప్రతిభను చాటుకున్నారు" అని ఆమె అన్నారు. రాజశేఖర్ మాట్లాడుతూ "తాతగారు అత్యంత వినమ్రత కలిగిన వ్యక్తి. సమాజం కోసం చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచే విధంగా ఉన్నాయి. అలాంటి మహానుభావుడి మనవడిగా ఉండటం నాకు పెద్ద గౌరవం. ఆయన స్థాపించిన ఇంజనీరింగ్ కాలేజీని మరింత అభివృద్ధి చేయడానికి మేము కృషి చేస్తున్నాం. ఏ సమస్యలు వచ్చినా ముందుకు నడిపేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. కాలేజ్ నుంచి వేలాదిమంది విద్యార్థులు పట్టాలను పొందారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు రామకోటి, ఎం.రమేష్, ధనలక్ష్మి, పీ. సంతోష రత్నం, అలాగే కాలేజ్ లైజన్ ఆఫీసర్ శ్రీ వి. శ్రీనివాస్ రాజు , తదితరులు పాల్గొన్నారు.

భవానీ భక్తుల పడి పూజ..

విశాలాంధ్ర-వై.రామవరం : వై.రామవరంలో చాకలి వీధి లోని దుర్గమ్మ ఆలయం వద్ద భవానీ,అయ్యప్ప,సత్యదేవ మలదారుల పడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బీమవరపు వీర్రాజు, లక్ష్మి, చేట్రోలు జయ రామ్, దేవీ దంపతులు కలిసి మలదారులకు బిక్ష, పడి నిర్వహించారు.భక్తుల శరణు ఘోషతో ఆ ప్రాంతం మార్మోగింది.

శ్రీరామ గిరి పుణ్యక్షేత్రంలో మహా అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-సీతంపేట :మండలం పులిపుట్టి గ్రామంలో ఉన్న శ్రీరామగిరి పుణ్యక్షేత్రం, ఆవరణలో కార్తీక శుక్రవారం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి సదూర ప్రాంతాల నుండి భక్తులు పాల్గొని ముక్కుడు పోలమ్మ తల్లిని దర్శించుకుని, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సవర తోట ముఖలింగం, కూర్మా రావు, రామారావు, పెంటయ్య మాస్టారు, భారతి ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ సంకూరి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన బాలల దినోత్సవం

విశాలాంధ్ర – బెలగాం : నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్ వెలుగులని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇది మీ పండుగ, పిల్లల పండుగ, ప్రతీ రోజు సంతోషంగా ఉత్సాహంగా పిల్లలు ఉంటేనే అందంగా ఉంటుందన్నారు. ఈ వేడుకలను రాబోయే 20వ తేదీ ప్రపంచ పిల్లల దినోత్సవం రోజును ఇంకా వైభవంగా జరుపుకుందామన్నారు. ఏ పని చేసినా శ్రద్ధతో, ఉత్సాహంగా చేస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని కలెక్టర్ అన్నారు. బాలల దినోత్సవంలో అమ్మాయిలదే హవా కనిపిస్తోందని అలా ఉండటం మంచిదని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతీ నెలా ఇలాంటి ఉత్సవాలు జరిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నా మని చెప్పారు. చేసే ప్రతీ పనిలోనూ నెంబర్ 1గా ఉండాలని అన్నారు. ప్రతీ పాఠశాలలోనూ ఆఖరి గంట ఆట పాటలతో పిల్లలు గడిపేలా చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించానని, ఎవరైనా ఆడుకోవడానికి అవకాశం ఇవ్వకపోతే నాకు చెప్పండని కలెక్టర్ పిల్లలకు సూచించారు. బాల్యంలో ఆడుకోకపోతే చదువులోనే ఉండిపోతే బాల్యంలో ఉండే మధురస్మృతులు కోల్పోతారని అందుకే చదువుతో పాటు మనసుకి ఉల్లాసం ఉండేలా ప్రతీ రోజు సంతోషంగా గడపాలన్నారు. అలాగే ప్రతీ శనివారం సాయంత్రం అన్ని పాఠశాలల్లో ఆటలు పాటలతో జోష్ గా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతీ విద్యార్థి ఇలాంటి చక్కటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థి అందంగా ముస్తాబు అవ్వాలని, చక్కటి దుస్తులు వేసుకోవాలని, క్రమశిక్షణతో ఉండాలనే ఉద్దేశ్యంతోనే ప్రతీ పాఠశాలలో ముస్తాబు కార్యక్రమం ప్రారంభించామని అన్నారు. మనం చేసే ప్రతీ పని ఉద్యోగమే, సొంతంగా పాటలు రాయడం, పాడటం, కొరియోగ్రఫీ చేయడం కూడా ఉద్యోగమే అన్నారు. 10-12 సంవత్సరాల వయసుకే పుస్తకాలు రాసిన పిల్లలు కూడా ఉన్నారని, మీకు ఏం కావాలన్నా నాతో చెప్పాలని కలెక్టర్ పిల్లలతో అన్నారు. క్రీడల్లో బాగా ఆడగిలిగితే ఒక స్పోర్ట్స్ పాఠశాలను కూడా ఏర్పాటు చేస్తానని కలెక్టర్ తెలిపారు.

భవిష్యత్తులో మీరు చేరుకోవాలనే లక్ష్యానికి నేను అండగా ఉంటానని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలకు వెళ్లే అదృష్టం కొంతమందికి ఉండకపోవచ్చని, అలాంటి వారు ఎవరైనా ఉంటే వారి వివరాలు మీ టీచర్ కి చెపితే, వారని పాఠశాలలో చేర్పించి, కావాల్సిన ఏర్పాట్లు నేను చేస్తానని ఆయన అన్నారు. బాల్య వివాహాలు చేసుకుంటే జీవితం నాశనం అయిపోతుందని దాని ప్రభావం ఆరోగ్యం పై పడుతుందన్నారు. డిగ్రీ పూర్తి అయ్యేవరకు ఎవరు వివాహాలు చేసుకోమని మాట ఇవ్వాలని కలెక్టర్ పిల్లలతో అన్నారు. తల్లిదండ్రులు బలవంతంపై చిన్న వయసులోనే వివాహం చేసుకున్న లేదా మీ స్నేహితులల్లో అలాంటి పరిస్థితి ఎవరికైనా వచ్చినా వెంటనే 1098 కి ఫోన్ చేయాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే తల్లిదండ్రులను జైలుకి పంపి బాల్య వివాహలను ఆపుతామని అన్నారు. ప్రతీ రోజు ఆనందంగా, ఉత్సాహంగా, సంతోషంగా ఉన్నాను అనుకుంటూ పాఠశాల రావాలని, అప్పుడే పాజిటివ్ ఎనర్జీ వచ్చి ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. పిల్లలు ఎవ్వరు శీతల పానీయలు (కూల్ డ్రింక్స్) తాగకూడదని అందులో కెమికల్స్ కలుస్తాయని అందువల్ల ఆరోగ్యం చెడిపోతుందని అన్నారు.

అదనపు సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ మనీషా వంగలరెడ్డి మాట్లాడుతూ చివర బెంచ్ లో కూర్చునే వారికి మంచి ఆలోచనా శక్తి ఉంటుందన్నారు. ఎప్పటికైనా ముందుకు వెళ్లాలనే ఆలోచన ఉంటుందని, క్రమశిక్షణ మన జీవితంలో చాలా ముఖ్యమని పేర్కొన్నారు. శ్రద్ధ, కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటేనే జీవితంలో ముందుకు వెళ్ళగలమని తెలిపారు.

మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ గౌరి మాట్లాడుతూ మన భారత దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన నవంబర్ 14 కావడం ఆయనకు పిల్లలు అంటే ఎంతో ఇష్టమని అందువల్లనే ప్రతీ సంవత్సరం నవంబర్ 14న జాతీయ బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ఈరోజు పిల్లలకు పండగని వారి హక్కులను కాపాడల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. స్వేచ్ఛగా జీవించడం వారి హక్కని పేర్కొన్నారు. పిల్లలకు హక్కులతో పాటు బాధ్యతలు కూడా తెలుసుకునేలా ప్రతీ ఉపాధ్యాయుడు బాధ్యత వహించాలన్నారు. పిల్లల అభివృద్ధిలో కీలక పాత్ర ఉపాధ్యాయులదేనని ఆమె అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ పిల్లలు అన్ని రంగాల్లో అద్భుతంగా ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అలహాబాద్ లో 1889 నవంబర్ 14 జన్మించారని ఆయన జయంతిని పురస్కరించుకుని జాతీయ బాలల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మన జిల్లాలోనే జిల్లా కలెక్టర్ ఆలోచన నుండి పుట్టిందే ముస్తాబు కార్యక్రమమని పేర్కొన్నారు. బాలలలో క్రమశిక్షణ, శుభ్రత, ఆరోగ్యకరమైన ఆహారం అందేలా, దైవభక్తి పెంపొందించడానికి ముస్తాబు కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లాలో వరుసగా 3 సార్లు 10వ తరగతి పరీక్షల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలబడిందని అన్నారు. పాఠశాల స్థాయిలోనే క్రమశిక్షణ ఉపాధ్యాయులు నేర్పించాలని ఆయన తెలిపారు. కలెక్టర్ ముందుగా నెహ్రూ పఠానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లాలో పలు పాఠశాలల విద్యార్థుల నృత్యం, నాటికలు, స్కిట్స్ ఆహుతులను ఆకట్టుకున్నాయి.

సంస్కృతిక కార్యక్రమాలు : సాలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని నృత్య గీతం, పార్వతీపురం డివిఎంఎం పాఠశాల విద్యార్థిని ఎస్.కేశవర్థిని పాట, పాలకొండ మండలం చిన్న మంగళాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు చేసిన స్కిట్ అహుతులను ఆలోచింపజేసింది. సీతంపేట కేజీబీవీ విద్యార్థినుల గిరిజన సాంప్రదాయ నృత్య ప్రదర్శన, భామిని మండలం డా. బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని చక్కని గాత్రంతో పాట పాడారు. సీతానగరం జోగింపేట కేజీబీవీ విద్యార్థినులు నాటకం, కొమరాడ మండలం బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినుల నృత్యం, జోగింపేట కేజీబీవీ విద్యార్థిని డోలశ్రీ 108 ఎలిమెంట్స్ పేర్లు ఒక్క నిముష%శీ%లో చెప్పి ఆహుతులను ఆశ్చర్యపరిచింది. సంస్కృతి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. అనంతరం మిషన్ వాత్సల్య పథకం గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శైలజా రాణి, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం: అపహెూల్డ్ సంస్థ ఏటుజె ప్రాజెక్ట్

ఆధ్వర్యంలో మండలములో ని కేజీబీవీలో శుక్రవారం నాడు బాలల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహాలు గూర్చితమ సంస్థఆధ్వర్యంలో 100రోజులు అవవాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలల దినోత్సవంను జోగమ్మపేట కస్తూరిబా గాంధీ బాలికలపాఠశాల, మరిపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగిందన్నారు.

దుంబ్రిగుడ: నేటి బాలలే రేపటి పౌరులుఅని, విద్యార్థులే దేశ భవిష్యత్తు అని ఎందరో మహానుభావులు అన్నారు. భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా నవంబర్ 14 న బాలల దినోత్సవంగా జరుపుకుంటారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ ఆయా పాఠశాలల్లో బాలల దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలంటే నేపరికి ఎంతో ఇష్టమని, ఆయన చరిత్రను చిన్నారులకు వివరించారు . బాలల దినోత్సవ విశిష్టతను వివరించారు. పిల్లలు కూడా ముద్దుగా ఆయనను చాచా నెహ్రూ అని పిలిచేవారని పలువురు అన్నారు.

సీతానగరం: మండలంలోని గెద్దలుప్పి కూడలిలోఉన్న కృషి విద్యానికేతన్‌లో శుక్రవారంనాడు బాలల దినోత్సవ

వేడుకలను ఘనంగా నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి స్కూల్ కరస్పాండెంట్ ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవం జరుపుకోవడానికి గల కారణాలను వివరించారు. ఈసందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పలు రకాల పోటీలను నిర్వహించారు. విద్యార్థులు వేసిన చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పిల్లలు అంటే చాచాగా పిలవబడిన నెహ్రూకు ఎంతోఇష్టమని, నవభారత నిర్మాణంలో నెహ్రూ సాధించిన విజయాలను వివరించారు.

గాదెలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో...

మండలంలోని గాదెల వలస జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో శుక్రవారం నాడు బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు నెహ్రూకు ఘన నివాళులర్పించారు. హెచ్ఎం మూడడ్ల శంకరరావు బాలల దినోత్సవం ప్రత్యేకతను వివరించారు. ఈసందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థిని నమ్మి మాధురి వేసిన చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

సీతానగరం : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు

పాఠశాలల్లో శుక్రవారంనాడు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినట్లు ఎంఈఓలు సూరిదేముడు, వెంకటరమణలు తెలిపారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిల్లలకు బాలల దినోత్సవ ప్రాధాన్యతను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తెలుపుతూ పలు కార్యక్రమాలను నిర్వహించారన్నారు. జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందేనన్నారు.

జియ్యమ్మవలస : మండలంలోని చినమేరంగి జిల్లా

పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ వి ఎస్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరంవిద్యార్థులనుద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మన భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు గుర్తుగా ఈ బాలల దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయనకు చిన్నారులంటే అపారమైన అభిమానమని అందుకే ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో పలు రకాల ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడినాయి. గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నరసింహ చౌదరి,, చంద్రశేఖర్, ఎం సోమేశ్వరరావు బోధన బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

వీరఘట్టం : మండలంలోని అన్ని పాఠశాలలో బాలల

దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందుగా నెహ్రూ విగ్రహానికి పూలమాలవేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు దేశ మొదటి ప్రధానమంత్రిగా, అందరం సాధించడంలో అలుపెరగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు జోహార్ లాల్ నెహ్రూ అని కొనియాడారు. విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల

కేంద్రంలోని అబ్దుల్ కలాం పాఠశాలలో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు కరస్పాండెంట్ ఎండి సాదత్ ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కు పిల్లలు అంటే చాలా ఇష్టం అందుకే ఆయన పుట్టిన రోజుని మనదేశంలో బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని వీలు ఉన్నప్పుడల్లా పిల్లలతో గడపడానికి ఆయన ప్రాధాన్యం ఇచ్చేవారని చిన్న పిల్లల కల్మషం లేని మనసు వారి ఆలోచనలు నెహ్రూ కి ఎంతో నచ్చేవని అందుకే ఆయనకు పిల్లలతో కలిసి ఉండడం అంటే చాలా ఇష్ట పడేవారని ఆయన తన ప్రతీ పుట్టిన రోజుని పిల్లలతో కలిసి చేసుకునేవారని పిల్లలు అందరూ జవహర్ లాల్ నెహ్రూ వారిని "చాచా" అని పిలిచేవారని పిల్లలపై ఆయన ఉన్న అపారమైన ప్రేమతో ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా ప్రకటించార ని నెహ్రూ "పిల్లలే దేశ భవిష్యత్తు" అన్నారని అందుకే మనం బాగా చదవాలి, మంచి లక్ష్యాలు పెట్టుకోవాలి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఈ రోజు కేవలం ఆటలు, వినోదం మాత్రమే కాదనీ, మన భవిష్యత్తు కోసం సంకల్పం చేయాల్సిన రోజుగా చూడాలని మన కలలు పెద్దగా ఉండాలి, ఈ బాలల దినోత్సవం సందర్భంగా మంచి విద్య, మంచి విలువలు, మంచి ఆచరణతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మాదిరెడ్డి రామలక్ష్మి ,ఉపాధ్యాయులు రమ్య , లహరి, మీనాకుమారి, అశ్విని, సుధారాణి, దుర్గాభవాని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కురుపాం: యస్ సొసైటీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలం లోని రస్తా కుంటు బాయి ఎయిడెడ్ పాఠశాల లో యస్ సొసైటీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. కురుపాం మండల విద్యాధికారి 2 రాధ కృష్ణ , కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్. ధ్రువ హాజరయ్యారు స్థానిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సింహాచలం నాయుడు

అధ్యక్షతన ముందుగా పండిట్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేశారు పిల్లలు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఉన్నత పౌరులుగా ప్రతిభవంతులుగా మారాలని వక్తలు కోరారు , ఈ సందర్భంగా చిత్ర లేఖనం , పాటల మరియు డ్యాన్స్ పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు అలాగే పాఠశాల లోని 42 మంది విద్యార్థులకు యస్ సొసైటీ వారు నోట్ బుక్స్ మరియు స్టడీ మెటీరియల్స్ వితరణగా అంద చేశారు . ఈ కార్యక్రమంలో యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్, కెవికే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఉమ జ్యోతి, మాజీ సర్పంచ్ పట్టిక మాసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: బాలలు భావి భారతావని స్వప్నాలని

ఉపాధ్యాయురాలు సుస్మిత అన్నారు. ఎటపాక మండలం గన్నవరం కాలనీ ఎంపీపీ ఎస్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నివాళులు అర్పించారు. నేటి బాలలే రేపటి పౌరులంటూ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. సమాజంలోని చెడుకు పిల్లలు దూరంగా ఉండాలని అందుకు తల్లిదండ్రుల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని తెలిపారు. నేటి సమాజంలో విద్యార్థులను చెడు మార్గం వైపు ఉసిగొల్పుతున్న మొబైల్ ఫోన్స్‌కు దూరంగా విద్యార్థులు ఉండాలని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు.

ముంచింగిపుట్టు : ముంచంగిపుట్టు మండల పరిధిలోగల

సెల్లుంపుట్టు ప్రాథమిక పాఠశాలలో చాచా నెహ్రూ జయంతి బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని ప్రధానో ఉపాధ్యాయులు ఎం. ధర్మారావు తెలిపారు ఆయన మాట్లాడుతూ విద్యార్థి విద్యార్డులకు ఆటపాటలు సాంస్కృతిక కార్యక్రమాలతో పిల్లల కేరింతలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించమన్నారు ఈ కార్యక్రమంలో భాగ్యవతి సేవా సంఘం తరఫున బొరగం పూర్ణిమ్మ పిల్లలకు బహుమతులు అందించారు ఉపాధ్యాయులు ఆర్. కామేశ్ మోహన్, పాఠశాల సిబ్బంది రుకున దోన పార్వతిలు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాములు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ కనకరాజు చోటా ముఖిపుట్టు ఉపాధ్యాయిని శ్రీమతి దమయంతి యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులు బొరగం.పూర్ణారావు పాల్గొన్నారు.

ఎటపాక : నేటి బాలలే భావి భారత పౌరులని, తరగతి గదిలో భరత దేశ భవిష్యత్తు రూపుదిద్దు కుంటుందని, బాలల స్వేచ్చను హరించే హక్కు ఎవరికి లేదని తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్, సీతాపురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబురావు అన్నారు. ఎటాపాక మండల వ్యాప్తంగా గురువారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా తోటపల్లిలో ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. నెహ్రూ జన్మ దినం పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి నివాళి అర్పించారు. తోటపల్లిలో విద్యార్థులకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్, రాజ్యలక్ష్మీ, బాబురావు మాట్లాడుతూ పిల్లలకు బాల్య దశ నుంచి పట్టుదల తో చదివేలా అవగాహన కల్పించాలని, తద్వారా వారి భవిష్యత్తు బావుంటుందన్నారు. బాల కార్మికులుగా పిల్లలు ఉన్నారు అంటే అది చట్ట రీత్యా నేరమని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తగిన విధంగా అప్రమతంగా ఉండాలన్నారు. భారత దేశపు మొదటి ప్రధానిగా నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటున్నాం అని గుర్తు చేశారు. పిల్లలపై ఒత్తిడి పెంచుతూ వారిని ఇబ్బందులకు గురిచేయవద్దని అన్నారు. కార్యక్రమంలో మల్లికా, సంధ్య, శ్రీనివాస్, నాగేశ్వరావు, ప్రసన్న, జ్యోత్స్న , వరలక్ష్మి, నమృత, కృపా, శివదేవి, ఇమాన్సి, వెంకటలక్ష్మి , జయంతి, వాసవి, శివాని, శ్రీనివాసరావు, సునీత, రవి తదితరులు పాల్గొన్నారు.

సంఘాల బలోపేతానికి ఈ-నారి లదే కీలక భూమిక

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మహిళా సంఘాల బలోపేతంలో ఈ నారీలదే కీలక భూమిక అని మండల మహిళా సమాఖ్య ఏ పి ఎమ్ బి. శివున్నాయిదు అన్నారు మండల వెలుగు కార్యాలయంలో అధ్యక్షరాలు పల్లి రాజేశ్వరి అధ్యక్షతన గత మూడు రోజులుగా మన డబ్బులు మన లెక్కలపై ఈనారీలకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ శిక్షణా కార్యక్రమంలో ఈ నారీలు చేయాల్సిన విధులు బాధ్యతలపై శివన్నాయుడు సీసీలు నాగభూషణ రావు లు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ నారీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా అవగాహన సదస్సు, నిర్ధారణ పరీక్షలు

జీవనశైలిలో మార్పుతో మధుమేహాన్ని నియంత్రించవచ్చు
డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు

విశాలాంధ్ర-పార్వతీపురం : జీవన శైలిలో మార్పుతో మధుమేహాన్ని నియంత్రించవచ్చు అని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా జిల్లా ఆరోగ్య కార్యాలయంలో శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ఎన్.సి.డి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాదుల్లో మధుమేహం ప్రధాన సమస్యగా ఉందని రక్తంలో షుగర్ లెవెల్స్ సాదారణ స్థాయి మించితే డయాబెటిస్ వస్తుందని ఇందుకు అనేక కారణాలున్నాయని, ఇన్సులిన్ పనితీరులో లోపం వలన, వంశపారపర్యంగా, శారీరక శ్రమ లేకపోవడం, ఊబకాయం, మానసిక వత్తిడి, మద్యపానం, ధూమపానం ప్రధాన కారణాలని తెలిపారు. అధికదాహం, ఆకలి, విపరీతమైన అలసట, తరచూ మూత్ర విసర్జన, గాయం త్వరగా మానకపోవడం, చెమటలు పట్టడం లక్షణాలు మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో గుర్తించవచ్చన్నారు. గ్రామీణ స్థాయిలోనే ఆరోగ్యకేంద్రాలు, సంచార చికిత్స ద్వారా షుగరు పరీక్షలు, నెలకు సరిపడా మందులు అందజేస్తున్నామన్నారు. వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం మెరుగు పడేందుకు అవసరమైన పర్యవేక్షణ ఉండాలని, జీవనశైలి, ఆహార నియమావళి అంశాలపై అవగాహన పెంపొందించాలని సూచించారు. జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు కార్యక్రమంలో మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల్లో ఒకటైన డయాబెటిస్ గుర్తించేందుకు ఎన్.సి.డి సర్వేలో వైద్య సిబ్బంది గృహ సందర్శనలు చేసి 18 ఏళ్ల పైబడిన వారికి షుగర్ పరీక్షలు

నిర్వహిస్తున్నారన్నారు. ఎన్.సి.డి3.0 సర్వే నివేదిక ప్రకారం జిల్లాలో నలభై వేలకు పైగా డయాబెటిస్‌తో ఉన్నారని తెలిపారు. అనంతరం డిఎంహెచ్ఓ, ప్రోగ్రాం అధికారులు, కార్యాలయ సిబ్బందికి వైద్య సిబ్బంది షుగరు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ వై. విజయ్ మోహన్, ప్రోగ్రాం అధికారులు పి.ఎల్ రఘు కుమార్, ఎం. వినోద్ కుమార్, కె.ఎస్ సూర్య కౌశిక్, వైద్యాధికారి రవిచంద్ర, నేత్ర వైద్య అధికారి జె. నగేష్ రెడ్డి, సూపరింటెండెంట్ కామేశ్వరరావు, డెమో లు గిరిబాబు, ప్రసాద్, కార్యాలయ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పట్టించుకొని విద్యాశాఖ మంత్రి!

జర్రెల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురైన విద్యార్థులకు పరామర్శించిన శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్త వీధి మండలం జర్రెల గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో నిన్న రాత్రి కలుషితమైన ఆహారం వల్ల సుమారు 28మంది విద్యర్థులు అస్వస్థతకు గురయ్యారు, ఈ విషయం తెలుసుకున్న పాడేరు శాసన సభ్యులు వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు హాజరై పాఠశాలలో సందర్శించి జరిగిన సంఘటనపై ఆరా తీసి చికిత్స పొందుతున్న విద్యార్థులకు పరామర్శించి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు కోరారు..బి విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆయన మండి పడ్డారు. ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి గిరిజన పాఠశాలల్లో వరుస ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటూ చాలా మంది విద్యార్థులు అస్వస్థతకు గురై మరణాలు చెందుతున్నారని అన్నారు.పాఠశాలల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతున్న విద్యాశాఖ మంత్రి అలాగే గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కనీసం నోరుకూడా మెదకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. జర్రెల పాఠశాలలో విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే సంఘటన జరిగిన పట్టించుకొని జిల్లా కలెక్టర్, పీవో మరియు అధికారులు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని జగనన్న గోరు ముద్ద పథకం పెట్టి ప్రతి రోజూ మెను ప్రకారం నాణ్యతతో కూడిన ఆహారం పెట్టి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసే విధంగా అడుగులు వేసారని అన్నారు.ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడి నాణ్యతలేని ఆహారం పెట్టి విద్యార్థులు ప్రాణాలతో ఆడుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కుమారి, మండల పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్, మండల ఉపాధ్యక్షులు వంతాల అరుణ్ కుమార్, రీమేల బాలకృష్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు లోచలీ వర ప్రసాద్,కార్యదర్శి మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు గంగరాజు, పంచాయతీ కమిటీ కార్యదర్శి కంకిపాటి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.